


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 275 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 11ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 275 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 11 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం

- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన

- మిగతా 2లో



## దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

- గోవింద నామాలను పేరడీ చేయడంపై పవన్ కల్యాణ్ ఆగ్రహం
- నెల్లూరులో ఓ పార్టీ చర్యను తీవ్రంగా ఖండించిన జనసేనాని
- భక్తుల మనోభావాలను కించపరిచే కుట్రపూరిత చర్యగా అభివర్ణన
- ఈ ఘటనపై చట్టపరంగా ముందుకెళ్లాలని పార్టీ నేతలకు ఆదేశం
- దైవ నామాలను అపహాస్యం కోసం వాడొద్దని హితవు

పెన్ పవర్ డెస్క్:దైవ నామాలను, భక్తి గీతాలను రాజకీయ ప్రయోజనాల కోసం పేరడీలుగా మార్చి అపహాస్యం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు.

- మిగతా 2లో

## ఆగస్టు 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు...

### ఈసారి కూడా వైసీపీ గైర్హాజరు?




- ఆగస్ట్ 17 నుంచి ఏపీ శాసనసభ వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్ష హోదా ఇవ్వనందున అసెంబ్లీకి దూరంగా ఉండనున్న వైసీపీ
- శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరుకానున్న విపక్షం
- మండలిలో మెగా డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వ్యూహం
- హైకోర్టులో విచారణ దశలో ప్రతిపక్ష హోదా అంశం

- మిగతా 2లో

## 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

- కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 22-ఏ జాబితాలో భూములపై రైతులు, మాజీ సైనికుల ఫిర్యాదు
- జాబితా నుంచి భూములను తొలగించాలని కలెక్టర్‌కు తక్షణ ఆదేశం
- 830 కుటుంబాలకు చెందిన 2,745 ఎకరాలకు విముక్తి
- లబ్ధిదారులకు 1-బి అడంగల్ పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు'

- మిగతా 2లో


## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ నిరసన దీక్షలు
- తాడిపత్రికి వెళుతున్న పెద్దిరెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డిలను అడ్డుకున్న పోలీసులు
- ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అనంతపురంకు తరలించిన పోలీసులు



పెన్ పవర్ డెస్క్:డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిరసన ర్యాలీలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నిరసనల్లో పాల్గొనేందుకు అనంతపురం జిల్లా తాడిపత్రికి వెళ్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆ పార్టీ జిల్లా

- మిగతా 2లో



## కొలంబియాలో భారీ భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 7.4 తీవ్రత నమోదు.. 20 మంది మృతి

పెన్ పవర్ డెస్క్: కొలంబియాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.4గా నమోదు అయ్యింది. ఈ ఘటనలో కనీసం 20 మరణించగా.. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. యూఎస్ జియోలాజికల్ సర్వే

- మిగతా 2లో

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్.. ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!




- ఢిల్లీలోని ఫేక్ కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ బ్యూరో దాడులు
- తెలుగు మాట్లాడే యువతులనే టెలీకాలర్లుగా నియమించుకున్న కేటుగాళ్లు
- లోన్ల పేరుతో మోసం, 21 మంది యువతులతో పాటు వ్యక్తి అరెస్టు
- ప్రధాన సూత్రధారులు పరారీ, కొనసాగుతున్న దర్యాప్తు

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు సంబంధించి 22 మందిని

- మిగతా 2లో



## ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు.. వాటర్ కేనన్‌ల ప్రయోగం

- ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం
- బారికేడ్లు దాటి అసెంబ్లీ వైపు విద్యార్థుల మార్చ్
- అడ్డుకునేందుకు వాటర్ కేనన్లు ప్రయోగించిన పోలీసులు
- పేపర్ లీక్‌లపై సీబీఐ దర్యాప్తు కోరుతున్న విద్యార్థులు
- 13 పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాంచీలో అసెంబ్లీ వైపు వెళ్లేందుకు విద్యార్థులు బారికేడ్లను దాటడంతో పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. అయినా కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ముందుకు కదలడం వీడియోల్లో కనిపించింది. నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్‌లతో తమ భవిష్యత్తు దెబ్బతింటోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం వేలాది మంది రాంచీకి తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాజధానికి చేరుకున్నారు.అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే ముందు విద్యార్థి నేత దేవేంద్ర మహతో కీలక సూచన చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. క్రమశిక్షణతో మరో మార్గం ద్వారా

- మిగతా 2లో




## పన్నెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలు మాఫీ

పెన్ పవర్ డెస్క్:కార్పోరేట్ రుణాలు అంటే తెలిసే ఉంటుంది. పెద్దపెద్ద ప్రైవేటు కంపెనీలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలు. గత పన్నెండేళ్లలో బ్యాంకులు మాఫీ చేసిన కార్పోరేట్ రుణాలు 9 లక్షల 95 వేల కోట్ల రూపాయలు. అంటే దాదాపు పది లక్షల కోట్లు. కార్పోరేట్ లోన్స్ రైట్ ఆఫ్ లెక్కలు కేంద్ర ప్రభుత్వం 2026 ఆగస్టు 10న పార్లమెంటుకు తెలిపింది. కార్పోరేట్ రుణాలు మాఫీపై మాట్లాడుతూ.. పూర్తిగా రద్దు చేసనట్లు కాదని..

- మిగతా 2లో

## పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం..

### యూపీఐ ఛార్జీలపై నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన

- పన్నుల సవరణ బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం
- యూపీఐ లావాదేవీలపై వినియోగదారులకు ఛార్జీలు లేవని నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ
- మర్చంట్ డిస్కౌంట్ రేట్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం
- భవిష్యత్తులో ఛార్జీలు వచ్చినా వ్యాపారులకే, అదీ పెద్ద లావాదేవీలకే వర్తింపు
- రోజువారీ కొనుగోళ్లు 90 శాతం ఉచితంగానే కొనసాగుతాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై వినియోగదారు లకు ఎటువంటి ఛార్జీలు లేదా పన్నులు విధించే ఉద్దేశం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో స్పష్టం చేశారు. పన్నుల, ఇతర చట్టాల (సవరణ) బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జగన్ వర్సెస్ పవన్... ఎపుడు ఎక్కడ ?

ఏపీ రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే కూటమిలో పెద్దన్న అయిన టీడీపీతోనే వైసీపీ ఢీ కొడుతోంది. అందులో రెండవ పెద్ద పార్టీ మిత్రపక్షంగా ఉన్న జనసేన ఊరు తలవడం లేదు, ఇక బీజేపీ గురించి వైసీపీ పెద్దగా ఎపుడూ మాట్లాడింది లేదు, విమర్శలు చేసింది లేదు అనే అంటారు. మరి వైసీపీ ఈ రకంగా వ్యూహ రచన చేయడం వెనక కారణాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. నిజానికి వైసీపీని కూటమిలోని మూడు పార్టీలూ కలసి కట్టుగా ఓడించాయి. ఏదైనా విమర్శ చేయాల్సి వస్తే మూడు పార్టీలూ గట్టిగానే చేస్తాయి. ఏ మాత్రం స్పేర్ చేయవు కూడా. కానీ వైసీపీ మాత్రం కూటమిలోని పార్టీలను ఎంచుకుని మరీ తమ రాజకీయ విమర్శలకు పదును పెడుతోంది.

**జనసేనతో ఎందుకలా :**

ఇక జనసేన విషయానికి వస్తే ఎందుకో వైసీపీ ఈ మధ్య పెద్దగా స్పందించడం లేదు. బహుశా 2024 కి ముందు అధికారంలో ఉన్నపుడు పవన్ ని గట్టిగా టార్గెట్ చేసి ఆ సామాజిక వర్గం ఆగ్రహానికి గురి అయ్యామన్న ముందు జాగ్రత్త కాబోలు అని అంటున్నారు. అంతే కాదు ప్రభుత్వంలో పెద్దన్నగా టీడీపీ ఉందని ఆ పార్టీ నిర్ణయాలే అమలు అవుతున్నాయని అందువల్ల జనసేనను ఊరకే అని నాలుగు తిని ఆ పార్టీతో పెట్టుకోవడం ఎందుకొచ్చినది అన్న రాజకీయ తెలివిడితో కూడా ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు.

**వారి మంత్రుల మీద :**

అంతే కాదు జనసేన మంత్రుల శాఖ మీద కూడా వైసీపీ ఇప్పటిదాకా విమర్శలు చేసింది లేదు, పవన్ చేతిలో అయిదు శాఖలు ఉన్నాయి. అలాగే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా కీలక శాఖలనే చూస్తున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ శాఖల జోలికి ఏ మాత్రం పోవడం లేదు, మరో వైపు ఈ శాఖలలో ఆ మంత్రులు బాగానే పనిచేస్తున్నారు అని అంటున్నారు. దాంతో కూడా జనసేన వైపే వైసీపీ చూడడం లేదని అంటోంది. అదే ఏ చిన్న తప్పు జరిగినా టీడీపీ మంత్రుల శాఖల మీద మాత్రం రాజకీయ రాద్ధాంతం చేస్తోంది అని గుర్తు చేస్తున్నారు. అంటే వైసీపీ ఒక వైపే చూస్తోంది అని అంటున్నారు.

**వ్యూహాత్మకంగానే :**

జనసేనను వైసీపీ ఈ విధంగా పక్కన పెట్టడం వెనక రాజకీయ వ్యూహాలే ఉన్నాయని అంటున్నారు. 2024 ఎన్నికలు వేరు, 2029 ఎన్నికలు వేరు అని అంటున్నారు. రాజకీయాల్లో ఎపుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అని అంటారు. అందువల్ల తమ శాశ్వత ప్రత్యర్థిగా టీడీపీనే వైసీపీ ఎంచుకుంది అని అంటున్నారు. టీడీపీ అంటే ఒంటి కాలు మీద వైసీపీ లేస్తుంది. మిగిలిన కూటమి పార్టీల మీద ఆ స్పీడ్ అసలు చూపించడం లేదు అంటే అది పక్కా రాజకీయ ఎత్తుగడగానే చూస్తున్నారు. గతంలో వైసీపీ ఈ విధంగా వ్యవహరించలేదు అని కూడా అంటున్నారు. ఒకేసారి ఒకరిని మించి ఎక్కువ మంది ప్రత్యర్థులను తయారు చేసుకుని వారందరినీ అనేస్తూ వారి నుంచి వచ్చే విమర్శల జడివానలో తడిసిపోతూ ఉక్కిరిబిక్కిరి అయ్యేదని చెబుతున్నారు.

**ఇప్పట్లో ఉందా లేదా :**

ఈ క్రమంలో జగన్ ఎక్కడికి బహిరంగ సభలు నిర్వహించినా లేదా పర్యటనలు చేసినా మీడియా మీటింగ్స్ పెట్టినా చంద్రబాబు లోకేష్ ల మీదనే గట్టిగా ఫోకస్ పెడుతున్నారు. గతంలో మాదిరిగా పవన్ ని దత్తపుత్రుడు ట్యాగ్ పెట్టి విమర్శలు అయితే చేయడం లేదు, మరి జగన్ ఒకటి అంటే అటు నుంచి కూడా రీ సౌండ్ వస్తుంది. అలా జగన్ వర్సెస్ పవన్ అన్నట్లుగా ఏపీ రాజకీయం హీటెక్కడం ఖాయం. కానీ అది మాత్రం ఇటీవల కాలంలో జరగడం లేదు, ఇంతకీ అలాంటి సందర్భం వస్తుందా లేదా ఇక వైసీపీ కొత్త వ్యూహాలలో భాగంగా ఇదంతా అలా సాగిపోతుందా అంటే వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

భూములను సెక్షన్ 22-ఏ పరిధిలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

2019-2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం రెవెన్యూ రికార్డులను తీవ్రంగా దెబ్బతీసిందని చంద్రబాబు ఆరోపించారు. భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22-ఏ పరిధిలోకి తెచ్చి వివాదాలు సృష్టించారని మండిపడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను శుభ్రపరిచి, క్రమబద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్ 2026'ను ప్రవేశపెట్టినట్లు వివరించారు.

**పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు**

కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులలో కరెన్సీ నోట్లకు వినియోగించే తరహాలోనే పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని సీఎం తెలిపారు. ఆస్తుల వివరాలను మార్చేందుకు వీలులేకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని, దీనికి అదనంగా క్యూఆర్ కోడ్ వంటి సాంకేతిక భద్రతా ఫీచర్లను పొందుపరిచామన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తూ, వారి ఈ-కేవైసీ తీసుకున్నాకే గ్రామసభలు పెట్టి పారదర్శకంగా పాస్‌బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32.22 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులు రైతులకు, భూ యజమానులకు అందజేశామని, రాబోయే ఏడు నెలల్లో 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్‌బుక్కులు జారీ చేస్తామని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 41,000 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడం ద్వారా 1.27 లక్షల మంది రైతులకు, పరిశ్రమలకు, ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారు సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని గుంటూరు ఘటనను ఉదాహరణగా చూపిస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు.

# దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

- మొదటి పేజి తరువాయి

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర నామాలను కించపరచడం దారుణమని ఆయన పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలో చోటుచేసుకున్న ఓ ఘటనను ఆయన ప్రస్తావించారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ రాజకీయ పార్టీ, తమ కార్యక్రమాల్లో పవిత్రమైన గోవింద నామాలను పేరడీగా వాడుకోవడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారి తీరు ధార్మిక విశ్వాసాలకు విఘాతం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం అపహాస్యం చేయడమే కాదని, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రపూరిత ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ధార్మిక విశ్వాసాలతో ముడిపడిన అంశాలను చులకన చేసే ఇలాంటి చర్యలను సహించకూడదని స్పష్టం చేశారు.

రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరూ కూడా దైవ నామాలు, మంత్రాలు, స్తోత్రాలను అపహాస్యం చేసేందుకు వినియోగించవద్దని ఆయన హితవు పలికారు. భక్తికి సంబంధించిన పవిత్రమైన విషయాలను గౌరవించడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు. ఈ మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# పన్నెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలు మాఫీ

- మొదటి పేజి తరువాయి

రికవరీ కొనసాగుతుందని పేర్కొంది. 2018-19లో అత్యధికంగా లక్షా 48 వేల 753 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 20 వేల 485 కోట్ల రూపాయలు మాఫీ చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వకంగా పార్లమెంటుకు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం.. పెద్ద పరిశ్రమలకు ఔట్ స్టాండింగ్ లోన్లు 2025 ఆర్థిక సంవత్సరానికి 63 లక్షల19 వేల 57 కోట్ల రూపాయలు ఉండగా.. 2026 ఆర్థిక సంవత్సరానికి 69 లక్షల 21 వేల 734 కోట్ల రూపాయలకు పెరిగినట్లు తెలిపారు. మాఫీ అనేది అకౌంటింగ్ ప్రొసీజర్ మాత్రమేనని.. రుణ గ్రహీత కంపెనీలకు అది ఎలాంటి ఉపశమనం కాదని పేర్కొన్నారు. కార్పోరేట్ లోన్ల విషయంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఇప్పటికే విమర్శలు వస్తూనే ఉన్నాయి. మోదీ పగ్గాలు చేపట్టాక కార్పోరేట్ రుణాల మాఫీ ఎక్కువగా ఉందని పలు మార్లు ప్రతిపక్షాలు విమర్శలు చేసిన విషయం గమనార్హం. సామాన్యుల లోన్ల విషయంలో ముక్కు పిండి వసూళ్లు చేసే బ్యాంకులు.. కార్పోరేట్ల విషయంలో ఎందుకు ఉదాసీనత వహిస్తున్నాయనే ప్రశ్నలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.

# ఆగస్టు 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఆగస్ట్ 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే, ప్రతిపక్ష హోదా వివాదం నేపథ్యంలో ఈ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్ ప్రకా రం, ఆగస్ట్ 17న ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైసీపీకి ప్రతిపక్ష నేత (ఎల్‌ఓపీ) హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఎల్‌ఓపీ హోదా కల్పించనంత వరకు అసెంబ్లీకి హాజరయ్యే ప్రసక్తే లేదని ఆ పార్టీ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రజల గొంతుకను బలంగా వినిపించాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడం వారి అవివేకమే అవుతుందని జగన్ గతంలో వ్యాఖ్యానించారు. ఈ హోదాకు సంబంధించిన అంశం ప్రస్తుతం హైకోర్టులో విచారణ దశలో ఉంది. అయితే, అసెంబ్లీకి దూరంగా ఉన్నప్పటికీ శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని వైసీపీ నిర్ణయించింది. మండలిలో తమకు పూర్తి మెజారిటీ ఉండటంతో, వివిధ ప్రజా సమస్యలపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా, మెగా డీఎస్సీ-2025లో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై మండలిలో గళం విప్పనుంది.

ఈ అంశంపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని, పారదర్శక దర్యాప్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే, తాము డీఎస్సీ పరీక్షను రద్దు చేయాలని గానీ, ఇప్పటికే నియామకమైన అభ్యర్థులను తొలగించాలని గానీ కోరడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. దీంతో ఈ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిలను పోలీసులు ముచ్చుకోట వద్ద అడ్డుకున్నారు. తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతి లేదని వీరికి పోలీసులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ నేతలు అక్కడే బైఠాయించారు. దీంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డిలను అదుపులోకి తీసుకుని పోలీసులు... వారిని అక్కడి నుంచి అనంతపురంకు తరలించారు.

# తెలుగు అమ్మాయిలతో స్కెచ్.. ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!

- మొదటి పేజి తరువాయి

అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది తెలుగు యువతులు, ఒక బ్యాంకు ఖాతాదారుడు ఉన్నారు.

గత 18 నెలలుగా ఈ ముఠా చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులుగా ఫోన్లు చేసి, ఆకర్షణీయమైన రుణాలను ఆమోదించినట్లు నమ్మించేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజులు, వెరిఫికేషన్ చార్జీలు, డాక్యుమెంటేషన్, ఇన్సూరెన్స్ వంటి పేర్లతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసేవారు. ఈ మోసాలకు పాల్పడేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే యువతులనే నియమించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి యువతులను టెలీకాలర్లుగా రిక్రూట్ చేసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీలోని శివ మార్కెట్ కేంద్రంగా ఈ కాల్ సెంటర్లను నడిపిస్తున్నారని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 22 సైబర్ క్రైమ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఆపరేషన్ సందర్భంగా 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన యువతుల వయసు 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉంది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు ముమ్మరం చేశామని, మనీ ట్రయల్‌పై దృష్టి సారించి మోసం పూర్తి స్థాయిని అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు హక్కుగా సంక్రమించిన భూములను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న చంద్రబాబు, ప్రజలకు మేలు చేసేలా అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. సీఎం ఆదేశాలతో ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాలకు చెందిన 830 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వారికి సంబంధించిన 2,745 ఎకరాల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే

ప్రక్రియకు మార్గం సుగమమైంది. డీనోటిఫికేషన్ అధికారాలను ఆర్డీఓకు కల్పించాలని కూడా ఈ సందర్భంగా సీఎం సూచించారు. అనంతరం, సమస్య పరిష్కారానికి గుర్తుగా లబ్ధిదారులకు 1-బి అడంగల్ ప్రతులను చంద్రబాబు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న తమ సమస్యకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు వెంటనే పరిష్కారం చూపడంతో రైతులు, బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొలంబియాలో భారీ భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 7.4 తీవ్రత నమోదు.. 20 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ప్రకారం.. సోమవారం (ఆగస్ట్ 10) కొలంబియా రాజధాని బొగోటాకు పశ్చిమాన దాదాపు 250 మైళ్ల (400 కిలోమీటర్ల) దూరంలో ఉన్న శాన్ జోస్ డెల్ పాల్మార్ అనే గ్రామంలో ఈ భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంప కేంద్రం భూమికి 107 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. శక్తివంతమైన ప్రకంపనల ధాటికి పలు చోట్ల భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. దీంతో పలువురు శిథిలాల కింద ప్రజలు చిక్కుకుపోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అత్యవసర సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ప్రజలను భూకంప ప్రభావిత ప్రాంతాలను నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఈ ఘటనలో ఇప్పటి వరకు 20 మందికి పైగా మరణించగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ భూకంప ప్రభావం కొలంబియా పొరుగు దేశమైన ఈక్వెడార్‌లో కూడా కనిపించింది. ఈక్వెడార్ లో కూడా పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది.

# పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం.. యూపీఐ ఛార్జీలపై నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

తెలిపిన సందర్భంగా ఆమె ఈ కీలక ప్రకటన చేశారు.

గత వారం లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును, సోమవారం రాజ్యసభ సైతం మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 10ఏకు చేసిన సవరణ కేవలం వెసులుబాటు కల్పించే నిబంధన మాత్రమేనని వివరించారు. ఈ సవరణ ద్వారా యూపీఐ వినియోగదారులపై ఎటువంటి లావాదేవీ ఛార్జీలు లేదా పన్నులు విధించడం లేదని ఆమె సభకు విస్పష్టంగా తెలిపారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధింపుపై వెలువడుతున్న ఊహాగానాలపై కూడా ఆమె స్పష్టతనిచ్చారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్టీరింగ్ కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని, ప్రస్తుతం ఎటువంటి ఎండీఆర్ ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేయలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఒకవేళ ఎండీఆర్‌ను ప్రవేశపెట్టినా, అది కేవలం నిర్దిష్ట పరిమితికి మించిన అధిక విలువ గల వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుందని ఆర్థిక శాఖ గతంలోనే స్పష్టం చేసింది. పాలు, కూరగాయలు, కిరాణా వంటి 90 శాతానికి పైగా రోజువారీ కొనుగోళ్లు వ్యాపారులకు కూడా ఉచితంగానే అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. 2016లో ప్రారంభమైన యూపీఐ, 2020 జనవరి నుంచి ఉచిత సేవలను అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపు వ్యవస్థగా అవతరించింది.

# ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు.. వాటర్ కేనన్‌ల ప్రయోగం

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీకి చేరేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల మార్చ్ నేపథ్యంలో రాంచీలో పోలీసులు భారీగా మోహరించారు. ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలపై బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేశారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాంచీలో చాలా పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు.

**16 రోజులుగా ఆందోళన**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఝార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అక్రమాలు జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 13 పరీక్షలను రద్దు చేసి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంతో ఇప్పటికే ఆరు దఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారం కాలేదు. తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించామని ప్రభుత్వం చెబుతోంది. అయితే 13 పరీక్షల్లో కేవలం మూడింటినే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని విద్యార్థులు అంటున్నారు. ఆందోళనలో భాగంగా ఆరుగురు విద్యార్థులు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

# ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పర్యటన

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 10:** రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిమ్మళగూడెంలోని జేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు చిడుమూరులో నిర్వహించే ఇంటింటి కూటమి కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే సాయంత్రం 3.45 గంటల నుంచి 5 గంటల వరకు ముక్కునూరులో జరిగే ఇంటింటి కూటమి కార్యక్రమంలో పాల్గొని ప్రజలను కలుసుకోనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌డీఏ కూటమి మండల పార్టీ అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జీలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.






# జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ లో 296 అర్జీలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు 10,** ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం చేసే దిశగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పంచాయ తీరాజ్, గృహ నిర్మాణం, ఆరోగ్యం, విద్య, విద్యుత్, రవాణా, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి, నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తోందని, ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు బాధ్యతతో స్పందించి పరిష్కారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్ కలెక్టరేట్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకం

- ★ "పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్" కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి
- ★ 30 సెకన్ల "అనే నేను" వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయాలి
- ★ జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న "పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్", "దేశం కోసం... అనే నేను" కార్యక్రమాలను పోలవరం జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని శాఖలకు సమగ్ర కార్యాచరణ, మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం అధికారిక వేడుకగా కాకుండా, ప్రతి పౌరుడు దేశ నిర్మాణంలో తన వంతు పాత్రను గుర్తించి బాధ్యతగా వ్యవహరించేలా ప్రజా ఉద్యమంగా నిర్వహించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం**

ఆగస్టు 13 నుంచి 15 వరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇల్లు, కార్యాలయం, వాణిజ్య సంస్థపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. 14, 15 తేదీల్లో ప్రభుత్వ భవనాలు, ముఖ్యమైన ప్రజా ప్రదేశాలను త్రివర్ణ విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.

**30 సెకన్ల వీడియోలతో దేశ నిర్మాణ సంకల్పం**

డిజిటల్ ప్రచారంలో భాగంగా ఆగస్టు 10 నుంచి 15 వరకు "అనే నేను వీడియో ప్రచారం" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, కళాకారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ పేరు, దేశ నిర్మాణంలో తాము చేయబోయే సేవను వివరిస్తూ 30 సెకన్ల వీడియోను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలని కోరారు.వీడియోలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి లేదా సోషల్ మీడియా ప్రతినిధికి వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. వీడియోలో జాతీయ పతాకం లేదా ఆకర్షణీయమైన నేపథ్యం ఉండటంతో పాటు, మాటలు స్పష్టంగా వినిపించేలా చూడాలని తెలిపారు.జిల్లా స్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నోడల్ అధికారులను నియమించామని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని గౌరవంగా



ఎగురవేసి, మొక్కలు నాటి, దేశాభివృద్ధిపై తన సంకల్పాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెసా గ్రామసభ తీర్మానాన్ని కలెక్టర్‌కు సమర్పించిన ఆదివాసీ నాయకులు

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్**

**రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:**ఆదివాసీల హక్కుల పరిరక్షణ, 1/70 చట్టం పటిష్ట అమలు, పెసా చట్టానికి బలమైన రక్షణ కల్పించాలనే డిమాండ్లతో మారేడుమిల్లి మండల ఆదివాసీ నాయకులు రూపొందించిన పెసా గ్రామసభ తీర్మానాన్ని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు సమర్పించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రంపచోడవరంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఈ తీర్మానాన్ని అందజేశారు.

మారేడుమిల్లి మండలంలోని 38 పెసా గ్రామసభల ద్వారా ఆదివాసీ ప్రజలను సమీకరించి, వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని నాయకులు తెలిపారు. కుల, మత, రాజకీయ పార్టీలు, సంఘాలకు అతీతంగా ఆదివాసీ గొడుగు కింద ఐక్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.జీవో నంబర్ 3 స్థానంలో కేవలం మరో జీవో తీసుకురావడం కాకుండా, ఆదివాసీ యువతకు గ్రామస్థాయి ఉద్యోగాలకే పరిమితం కాకుండా మండల, జిల్లా స్థాయిలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని తీర్మానంలో కోరినట్లు తెలిపారు. 1/70 చట్టానికి ఎలాంటి సవరణలు చేయకుండా యథాతథంగా పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీల భూములను బినామీ పేర్లతో ఆక్రమించుకునే ప్రయత్నాలను అడ్డుకోవాలని, చట్టవిరుద్ధంగా భూములు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.1/70 చట్టానికి సంబంధించి కోర్టును ఆశ్రయించిన 1,672 మంది వ్యక్తులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న న్యాయపరమైన అంశాల్లో ఆదివాసీల తరఫున ప్రభుత్వం బలంగా వాదించాలని నాయకులు కోరారు. ఆదివాసీల హక్కులను, ఐదో షెడ్యూల్ ప్రాంతాల ప్రత్యేక రక్షణను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కదల మొట్టిరెడ్డి, గొర్లె బాలాజిబాబు, చెదల పెద్దమంచిరెడ్డి, గరిడె బాబూరావు, పల్లాల చిన్నారెడ్డి, తీగెల అర్జున్, గొర్లె మురళీకృష్ణ, దూడ ప్రణీత్ తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.




# నేడు గోకవరం మండల పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశం

- ★ జనాభా పెరిగింది.. ఉపాధి తగ్గింది.. హామీలు మాత్రం కాగితాలకే!
- ★ ఐదేళ్ల పాలనకు నేటితో తెర.. పెండింగ్ సమస్యలపై చివరి చర్చ

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 10:**ఐదేళ్ల పాలనా కాలానికి నేటితో గోకవరం మండల పాలకవర్గం చివరి అధ్యాయం ముగియనుంది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలు, 18 మంది ఎంపీటీసీ సభ్యులతో కొనసాగిన పాలకవర్గం నేడు చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, ఆదాయ-వ్యయాలు, పెండింగ్ పనులు, పునరావాస కాలనీల సమస్యలు తదితర అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉండటంతో మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఐదేళ్ల కాలంలో గోకవరం మండలం రాజకీయంగా పలు మార్పులకు వేదికైంది. ఈ కాలంలో జ్యోతుల చంటిబాబు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా, జ్యోతుల నెహ్రూ టీడీపీ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలిగా సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పీటీసీగా దాసరి శ్రీరంగ రమేష్ కొనసాగారు. ఎంపీడీవో ఎం. గోవింద్ ఆధ్వర్యంలో పరిపాలన సాగింది.

**జనాభా పెరిగింది.. వనరులపై ఒత్తిడి**

2011 జనాభా లెక్కల ప్రకారం గోకవరం మండలంలో 69,596 మంది జనాభా, 19,924 కుటుంబాలు ఉన్నాయి. 62.92 శాతం అక్షరాస్యతతో 224.68 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 14 గ్రామాలతో మండలం కొనసాగుతోంది. గోకవరం పెద్ద గ్రామంగా ఉండగా, కొత్తపల్లి మరో ప్రధాన గ్రామంగా ఉంది.

అయితే పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావంతో పునరావాస కుటుంబాలు పెద్ద సంఖ్యలో గోకవరం మండలానికి తరలివచ్చాయి. దీంతో మండల జనాభా గణనీయంగా పెరిగింది. జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, ప్రజా సేవలు పెరగాల్సి ఉన్నప్పటికీ ఆ స్థాయిలో అభివృద్ధి జరగలేదన్న అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతోంది.

ఐదేళ్లలోనూ పరిష్కారం కాని ప్రధాన సమస్యలు

**డిగ్రీ కళాశాల కలగానే:**

మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ఎన్నికల సమయంలో హామీలు వచ్చినప్పటికీ విద్యార్థులకు స్థానికంగా ఉన్నత విద్య అందుబాటులోకి రాలేదు. దీంతో డిగ్రీ విద్య కోసం రాజమండ్రి, రంపచోడవరం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోంది.

**ఫైర్‌స్టేషన్ ఎక్కడ?**

జనాభా పెరుగుతున్నప్పటికీ గోకవరంలో శాశ్వత ఫైర్‌స్టేషన్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాలు సంభవించినప్పుడు దూర ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది చేరుకునే వరకు వేచి చూడాల్సి వస్తోంది. ముఖ్యంగా పునరావాస కాలనీల విస్తరణ నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కష్టాలు:**

గోకవరం ప్రధాన రహదారిపై ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. పెరిగిన వాహనాల రాకపోకలు, పునరావాస ప్రాంతాల నుంచి రాకపోకలు పెరగడంతో సమస్య మరింత జటిలమవుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**పునరావాస కాలనీల్లో సమస్యలే సమస్యలు**

కృష్ణునిపాలెం సమీపంలోని పోలవరం బాధితుల పునరావాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరతపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటిక, తాగునీరు, రహదారులు వంటి ప్రాథమిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"మమ్మల్ని ముంచేశారు.. ఇక్కడైనా సౌకర్యాలు కల్పించాలి" అంటూ పునరావాస బాధితులు తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

**ఉపాధి అవకాశాలపై యువతలో నిరాశ**

జనాభా పెరిగినప్పటికీ అందుకు అనుగుణంగా స్థానికంగా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరగలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పనులు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో గ్రామీణ యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న పరిస్థితి నెలకొంది. స్థానిక వనరులను వినియోగించుకుని ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**నేటి సమావేశంపైనే ప్రజల దృష్టి**

ఈ నేపథ్యంలో నేడు జరగనున్న చివరి సర్వసభ్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఐదేళ్ల పాలనకు సంబంధించిన ఆదాయ-వ్యయ లెక్కలు,




పూర్తికాని అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు, పునరావాస కాలనీల సమస్యలు తదితర అంశాలపై పాలకవర్గం ఏ మేరకు చర్చించి తీర్మానాలు చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

"జనాభా పెరిగింది.. కానీ సౌకర్యాలు అందుకు తగ్గట్టుగా పెరగలేదు. కొత్తగా వచ్చే పాలకులైనా మా సమస్యలను పట్టించుకుంటారా?" అన్నది మండల ప్రజల ప్రధాన ప్రశ్నగా మారింది.

69 వేలకుపైగా ఉన్న అధికారిక జనాభాకు తోడు పునరావాస కుటుంబాలు చేరడంతో గోకవరం మండలం జనాభా పరంగా మరింత విస్తరించింది. అయితే జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు, విద్య, వైద్యం, రవాణా, ఉపాధి రంగాల్లో అభివృద్ధి జరగాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

ఐదేళ్ల పాలనకు నేటితో ముగింపు పలుకుతున్న ఈ పాలకవర్గం చివరి సమావేశం కేవలం లాంఛనంగా కాకుండా ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు వేదిక కావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హామీలు ఇచ్చిన వారు వెళ్తున్నారు.. వాటిని నెరవేర్చే వారు ఎప్పుడు వస్తారు?

అన్న ప్రశ్నకు సమాధానం కోసం గోకవరం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా, నేటి చివరి సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యలపై చర్చించి, భవిష్యత్ పాలకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసే సమావేశంగా నిలవాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



# కూటమి ప్రభుత్వంలో దగా పడ్డ డి ఎస్ సి విద్యార్థులు

- డి ఎస్సి అవకతవకలపై
- వై సి పి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 10:**కూటమి ప్రభుత్వంలో డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
డీఎస్సీ అవకతవకలపై నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ, అనంతరం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థులను పరీక్షలు రాయనివ్వడం లేదని మనస్తాపానికి గురై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వారి బిడ్డల భవిష్యత్తు కోసం ఆందోళన వ్యక్తం చెందుతున్నారని అన్నారు.
విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.నిరుద్యోగ భృతి 3 వేలు పథకాన్ని అమలు చేయాలన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు నక్కా రాజుబాబు,గిరజాల బాబు, దూలం వెంకన్నబాబు,మింది నాగేంద్ర డబ్బింగ్ రమేష్,విప్పర్తి ఫణి, చీకురిమిల్లి చిన్న,తాడాల చక్రవర్తి,పెయ్యాల రాజేష్, అంగాడ సత్యప్రియ, ఆచంట కళ్యాణ్, అయినవిల్లి వెంకటేశ్వ రరావు, సాపిరెడ్డి సూరిబాబు, సాపిరెడ్డి కామేష్, తోరాటి శ్రీను, జ్యోతుల వీరబాబు, కరుకు ఇమ్మానుయేల్, గోలి దేవా, చోల్లంగి సత్యగిరి, దేవులపల్లి సరిత, సింహాద్రి రామలక్ష్మి, వెలగల కళ్యాణి, పట్టపగలు వెంకటలక్ష్మి,షేక్ , ఆరిగేలా హరీష్,ముత్యాల జాన్, మోర్త పావన మూర్తి, బ్రి , నంబూరి రవి, తాటికొండ విష్ణు,షటర్ బాషా, పుట్టా పరేష్, గొర్రెల రమణ, ఆకుల సుధాకర్, కొప్పాక రమణ, చీకట్ల సత్యనారాయణ, గొల్ల దినేష్, కుప్పల రాంబాబు, ఉంద్రజవరపు వీర్రాజు, కొక్కిరాల వెంకటేశ్వరరావు, పిట్ల శివ, దొడ్డి సతీష్, కల్లూరి చైతన్య, పొట్నూరి ప్రతాప్, శాఖ సతీష్,బొడ్డేటి శివాజీ, అరుగుల రమణ,షేక్ యర్ర బాబు,దుంప చంద్రారెడ్డి,కర్రీ బాబ్జి రెడ్డి, పదమటి కామరాజు,బొడ్డేటి శివాజీ,కడలి రాంబాబు, నక్కా ధనరాజు,తదితరులు పాల్గొన్నారు

## భూసేకరణ ప్రక్రియలో మధ్యవర్తులను నమ్మవద్దు. అడ్డతీగల తాసిల్దార్ కే. తేజస్విని...



**అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్టు 10:** అడ్డతీగల మండలంలో జరిగే భూసేకరణ ప్రక్రియ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు విధివిధానాల ప్రకారం రెవెన్యూ శాఖ/ప్రభుత్వ అధికారులు నేరుగా నిర్వహిస్తున్నారని ,
భూసేకరణకు సంబంధించి ఎటువంటి మధ్యవర్తులు, ఏజెంట్లు, బ్రోకర్లు లేదా ప్రైవేట్ వ్యక్తులను ప్రభుత్వం నియమించలేదు అని అడ్డతీగల తాసిల్దార్ కే. తేజస్విని తెలిపారు.
భూసేకరణకు సంబంధించి పరిహారం ఇప్పించడం, భూముల వివరాల పరిశీలన, రికార్డుల ధృవీకరణ లేదా ఇతర ఏ విధమైన పనులు చేయిస్తామని చెప్పే మధ్యవర్తులకు ఎటువంటి నగదు చెల్లించవద్దని, వ్యక్తిగత పత్రాలను వారికి అందజేయవద్దని భూయజమానులు, రైతులకు తాసిల్దార్ తేజస్విని విజ్ఞప్తి చేశారు.
భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం అయినా అడ్డతీగల తహసీల్దార్ కార్యాలయంను నేరుగా సంప్రదించవచ్చని,
ప్రభుత్వం తరపున అధికారిక సమాచారం మరియు ఉత్తర్వులకు సంబంధిత ప్రభుత్వ అధికారుల ద్వారానే జారీ చేయబడతాయి అని, కాబట్టి రెవెన్యూ శాఖకు తాము ప్రతినిధులమని చెప్పుకునే, అనధికార వ్యక్తుల మాటలను నమ్మవద్దని ,ప్రజలకు రైతులకు భూ యజమానులకు తాసిల్దార్ తేజస్విని విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీ పై సిబిఐ విచారణ చెయ్యాలి




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 10:** డీఎస్సీ అక్రమాలపై సిబిఐతో దర్యాప్తు చేయాలని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రౌతు గూడెం గ్రామం నుండి బైక్ ర్యాలీతో జీలుగుమిల్లి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడనుండి పాదయాత్రతో తాసిల్దార్ కార్యాలయం వచ్చారు. డిటి పెద్దిరాజుకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ మెగా డీఎస్సీ కాదు దగడిఎస్సి అని ఎద్దేవా చేశారు. కృష్ణాజిల్లా నవీన్ కు డీఎస్సీలో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ వస్తే ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలపై నిరాహార దీక్ష చేస్తే దాడికి ఎందుకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగ భృతి, అక్కా చెల్లెమ్మలకు 1500 రూపాయలు ఇవ్వడం లేదని అన్నారు. ఈ డి ఎస్ సి పై సిబిఐ సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం వైసిపి అబ్జర్వర్ కనుమూరి శివరామరాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు వాసిరెడ్డి మధు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చందా ప్రసాద్, సీనియర్ నాయకులు బోధ శ్రీనివాస్ రెడ్డి ,బూరుగు ప్రేమ్ కుమార్, జడ్పిటిసి మల్లం వసంతరావు , ఎంపిటిసి సున్నం సురేష్, బీసీ సెల్ ప్రెసిడెంట్ చిట్టి బొమ్మ శ్రీనివాసరావు, వనమా రామకృష్ణ,, మాజీ ఉప సర్పంచ్ లు కొప్పుల సత్యనారాయణ, బొంతు రవితేజ, బొంతు వెంకట్ పోనుగు మాటి సాయిబాబు, చిర్రి మోహన్ సోయం రాజకుమార్, ఏడు మండలాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## సమాజానికి స్వర్ణాంధ్ర సేవలు ఆదర్శనీయం

- జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి.కోమలి ప్రశంసలు





**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 10:**రోగ నిర్ధారణకు, ప్రాథమిక వైద్యం పట్ల ఉచిత వైద్య సేవలు ఉపయోగ పడతాయని, స్వర్ణాంధ్ర సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శమని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ పి.కోమలీ అన్నారు. సోమవారం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ఉచిత వైద్య సేవల్ని కోమలి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోమలి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా స్వర్ణాంధ్ర సేవాసంస్థ ప్రశంసనీయమైన సేవలు అందిస్తూ సమాజానికి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు కోవిడ్ లో నిరాశ్రయులు, యాచకులకు,వలస కూలీలకు విశేష సేవలు అందించి మన్ననలు పొందారన్నారు. విశ్రాంత నగరపాలక సంస్థ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం వి ఆర్ మూర్తి మాట్లాడుతూ సమాజ అవసరాలు తీర్చడానికి స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేస్తున్న కృషి కి నగర ప్రజలు సహకరిం చాలని సూచించా రు. నగర ప్రముఖులు, హీరో మోటో కార్ప్ అధినేత చింతా ప్రసాదరెడ్డి కుమారుడు కీర్తిశేషులు చింత నాగప్రనవరెడ్డి సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య సేవ శిబిరాన్ని నిర్వహించినట్లు స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, బల్ల కార్తీక్, పరమహంస యోగానంద నేత్రాలయ సిబ్బంది ఉచిత పరీక్షల నిర్వహించి మందులను అందించారు. కిరణ్ క్లినికల్ లేబరేటరీ అధినేత కొక్కిరి కిరణ్ ఆధ్వర్యంలో సుగరు టెస్టులు నిర్వహించారు. నగరపాలక సంస్థ పూర్వపు కమిషనర్ మారిశెట్టి జితేంద్ర, రోటరీ రివర్ సిటీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు చింతా నాగ గౌరీ శంకర ప్రసాద్ రెడ్డి, పీఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తోరాటి ప్రభాకర్ రావు, బల్ల. శ్రీనివాసరావు, పి. దేవానందం, మేక జానకిరామయ్య, ఎండి. రెహమాన్ ఖాన్, మట్టా రమేష్, కాప. సత్యనారాయణ, ఏ. నాగేశ్వరరావు స్వర్ణాంధ్ర సిబ్బంది సహకారం అందించారు ఈ సందర్భంగా సుమారు 540 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. సుమారు 18 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయాల్సిందిగా నిర్ధారించారు. 72 మందికి కళ్ళజోళ్లను వచ్చే సోమవారం అందిస్తు న్నామని రాంబాబు తెలిపారు. శిబిరంలో సహకారాలు అందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు యు శ్రీరామమూర్తి శాస్త్రి, కుమారి, హరికృష్ణ, దివ్య, రాజేష్, సత్య తదితరులను సత్కరించారు.

## కార్పొరేషన్ పీజీఆర్ఎస్ లో 21 అర్జీలు




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 10:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలపై సమీక్షించు కోవాలని కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజల నుంచి 21 అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు వీటిలో ఇంజనీరింగ్ కి 7, రెవెన్యూకి 4, టౌన్ ప్లానింగ్ కి 5, పబ్లిక్ హెల్త్ కి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 3 ఉన్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రజలు తమ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించా లన్నారు. ప్రతి అర్జీని పరిశీలించి, ప్రాధాన్యతతో సమస్య పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచే యాలని తెలిపారు. అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో నగరపాలక సంస్థ ముందంజలో ఉండేలా, దృష్టి సారించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను సమీక్షించి, వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మార్గాని భరత్ గృహనిర్బంధం, ధర్నా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** డీఎస్సీ అవకతవకలపై ర్యాలీగా బయలు దేరుతున్న మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ ను పోలీసులు గృహ నిర్భందం చేశారు. దాంతో తో వైసిపి శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఆయన నివాసం వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో డీఎస్సీ లో కుంభకోణంపై సిబిఐ విచారణ, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, యువతకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు హామీల అమల్లో ఐపల్యం చెందిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరం బస్టాండ్ ఆనం కళా కేంద్రం నుంచి బైక్ ర్యాలీ గా పేపర్ మిల్ వద్దనున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ ర్యాలీకి వెళ్లకుండా మార్గాని భరత్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. ఈ క్రమంలో వైసిపి నాయకులు ఓఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మార్గాని భరత్ రామ్ నివాసానికి పోలీసులు మోహరించి ఆయనను ఇంటి నుంచి బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ భరత్ ధర్నా నిర్వహించారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని, అక్రమ కేసులు పెట్టి వైసిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. డిఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## విస్తరిస్తున్న పేగు గాయాలు

-- మీడియా సమావేశంలో జీర్ణకోశ నిపుణులు గోపి శ్రీకాంత్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 10**
దేశంలో ఇన్ఫల్ మేటరీ బవెల్ డిసీజ్ (ఐబిడి) వ్యాది విస్తరణ పెరుగు తుందని ప్రముఖ జీర్ణకోశ వైద్య నిపుణులు గోపి శ్రీకాంత్ తెలిపారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ లో ఆచార్యుడిగా , జీర్ణకోశ, కాలేయ రుగ్మతలు, అడ్వాన్స్ ఎండోస్కోపీ చికిత్సల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్ గోపి శ్రీకాంత్ హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ లో కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ గా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా సోమవారం మీడియా సమావేశంలో ఐ బి డి పై
ఆయన మాట్లాడుతూ తరచూ వచ్చే విరేచనాలు, మలంలో రక్తం పడటాన్ని చాలామంది సాధారణ పైల్స్ గా భావించి ఉపేక్షిస్తు న్నారని, దీనివల్ల పేగులలో శాశ్వత గాయాలు విషమిస్తోంయన్నారు.
జాతీయ అధ్యయనం ప్రకారం దేశంలో లక్ష జనాభాకు దాదాపు 31,800 కొత్త ఐబిడి కేసులు తీవ్రతకు అద్దం పడుతోంద న్నారు. అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్ అనే ప్రధాన రకాలతో కూడిన ఈ వ్యాధి చిన్నపిల్లల నుంచి వయోవృద్ధుల వరకు కబలిస్తోందన్నారు. జన్యు మూలాలు, రోగనిరోధక వ్యవస్థలోని లోపాలు, ప్రేగులలోని బ్యాక్టీరియా వల్ల ఈ సమస్య ఉత్పన్నమ వుతుందన్నారు. జంక్ ఫుడ్స్ పదార్థాలు, తీవ్ర ఒత్తిడి, ధూమపానం వల్ల క్రోన్స్ వ్యాధి తీవ్రమవు తాయన్నారు.వారం రోజులుగా రాత్రిపూట విరేచనాల కావడం, మలంలో జిగురు , రక్తం పడటం, తీవ్ర కడుపునొప్పి, ఆకస్మికంగా బరువు తగ్గడం, రక్తహీనత, అలసట, పిల్లల్లో ఎదుగుదల లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. సాధారణ ఐబిఎస్ (ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్) తో పోలిస్తే ఐబిడి ప్రేగులలో వాపును, నష్టాన్ని కలిగిస్తుందన్నారు. వ్యాధిని గుర్తించకపోతే రక్తహీనత, పేగులు కుంచించుకుపోవడం, ఫిస్టులాలకు అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమ వుతాయన్నారు.రక్త, మల పరీక్షలతో పాటు ఫీకల్ కాల్ప్రొటెక్టిన్, బయాప్సీతో కూడిన కొలొనోస్కోపీ, సీటీ లేదా ఎంఆర్ ఐమేజింగ్ ద్వారా వ్యాధిని కచ్చితంగా నిర్ధారించవచ్చునన్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ పరిమితం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండటం, యాంటీబయా టిక్స్ వాడక పోవడం ద్వారా ముప్పును తగ్గించుకోవచ్చునన్నారు.
కొలొనోస్కోపిక్ పరీక్షలు చేయించుకోవలన్నారు.
వ్యాధి ని చాలా వరకు మందులతోనే తగ్గించ వచ్చునని, తీవ్రత ఉంటే అత్యవసర వేళల్లో శస్త్రచికిత్సల ద్వారా వ్యాధిని అదుపు చేయవచ్చన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ జీర్ణకోశ విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెరుగైన చికిత్స చేస్తోందన్నారు ఈ సమావేశంలో సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎస్.వి. రామకృష్ణ పాల్గొన్నారు.

## మెడికో ప్రియాంక కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** సికింద్రాబాద్‌లో చికిత్స పొందుతూ వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి చెందడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ విచారకర ఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని ఆయన స్పష్టం చేశారు. నిర్లక్ష్యంతో నిండు ప్రాణాన్ని బలితీసుకున్న బాధ్యులె వరినీ విడిచిపెట్టేది లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. బాధ్యులకు కఠిన శిక్ష పడేలా సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీస్ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. మృతురాలు ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించినట్లు వెల్లడించారు. ప్రియాంక చికిత్స కోసం అయిన మొత్తం ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు.కేసు విచారణను వేగవంతం చేసి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన నిబంధనలు అమలు చేస్తామని వెల్లడించారు. . ప్రియాంక కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన న్యాయం చేకూరుస్తుందని మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు.

## అడ్డతీగలలో యు.టి.ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం..




**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్ట్ 10;** సోమవారం యు.టి.ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్డతీగలలొ ఉదయం 8 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల సీనియర్ కార్యకర్త మరియు జిల్లా ఆడిటర్ మంగరాజు యు.టి.ఎఫ్ జెండాను ఆవిష్కరించరు .ఈ కార్యక్రమంలో పలువురు యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం మంగరాజు యుటిఎఫ్ ఆవిర్భావం గురించి,సుదీర్ఘ పోరాటాల గురించి మరియు సాధించిన విజయాలు,అమర జీవులు గురించి వివరించారు.

## తాడేపల్లిగూడెంలో వైభవంగా "విశ్వ సాహితీ అక్షర మహోత్సవం"



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 09:** జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ "విశ్వ సాహితీ కళావేదిక" ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా "విశ్వ సాహితీ అక్షర మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఈ సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా ఈ నెల 16-08-2026న ఆదివారం తాడేపల్లిగూడెంలోని గమిని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ బృహత్తర కార్యక్రమానికి పలువురు అతిరథ మహారథులతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఇప్పటికే 300 మందికి పైగా కవులు, రచయితలు, సాహితీ ప్రియులు మరియు తెలుగు భాషాభిమానులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు.

"విశ్వ సాహితీ అక్షర మహోత్సవం" లో భాగంగా సాహిత్య, సాంస్కృతిక మరియు సామాజిక సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖులను, సాహితీవేత్తలను, కళాకారులను 'అక్షర శ్రీ' విశిష్ట గౌరవ సత్కారంతో ఘనంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇప్పటివరకు తమ పేర్లు నమోదు చేసుకోని తెలుగు భాషాభిమానులు, కవులు మరియు రచయితలు ఎవరైనా ఉంటే వారికి ఇదే మా ప్రత్యేక ఆహ్వానమని, ఆసక్తి ఉన్నవారు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

సంప్రదించవలసిన నెంబర్:9908066242

ఈ సమావేశంలో విశ్వ సాహితీ కళావేదిక ఛైర్ పర్సన్ కొల్లి రమావతి, జాతీయ గౌరవ సలహాదారులు లయన్ గట్టిం మాణిక్యాలరావు, సామాజిక విభాగం అధ్యక్షులు లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, నసుబోలు రాజశేఖర్, బండారు జ్ఞానప్రసాద్, దంతులూరి శివరామ కృష్ణంరాజు పెద్దోజు శ్రీనివాస్ మరియు ఇతర కమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెంలో వైభవంగా "విశ్వ సాహితీ అక్షర మహోత్సవం"

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 09:** జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ "విశ్వ సాహితీ కళావేదిక" ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా "విశ్వ సాహితీ అక్షర మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఈ సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా ఈ నెల 16-08-2026న ఆదివారం తాడేపల్లిగూడెంలోని గమిని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.


ఈ బృహత్తర కార్యక్రమానికి పలువురు అతిరథ మహారథులతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఇప్పటికే 300 మందికి పైగా కవులు, రచయితలు, సాహితీ ప్రియులు మరియు తెలుగు భాషాభిమానులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు.

"విశ్వ సాహితీ అక్షర మహోత్సవం" లో భాగంగా సాహిత్య, సాంస్కృతిక మరియు సామాజిక సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖులను, సాహితీవేత్తలను, కళాకారులను 'అక్షర శ్రీ' విశిష్ట గౌరవ సత్కారంతో ఘనంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇప్పటివరకు తమ పేర్లు నమోదు చేసుకోని తెలుగు భాషాభిమానులు, కవులు మరియు రచయితలు ఎవరైనా ఉంటే వారికి ఇదే మా ప్రత్యేక ఆహ్వానమని, ఆసక్తి ఉన్నవారు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

సంప్రదించవలసిన నెంబర్:9908066242

ఈ సమావేశంలో విశ్వ సాహితీ కళావేదిక ఛైర్ పర్సన్ కొల్లి రమావతి, జాతీయ గౌరవ సలహాదారులు లయన్ గట్టిం మాణిక్యాలరావు, సామాజిక విభాగం అధ్యక్షులు లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, నసుబోలు రాజశేఖర్, బండారు జ్ఞానప్రసాద్, దంతులూరి శివరామ కృష్ణంరాజు పెద్దోజు శ్రీనివాస్ మరియు ఇతర కమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్త వహించాలి





**ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, ఆగస్టు పెన్ పవర్, ఆగస్టు 10:** పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో సూపర్ వైజర్లు, బూత్ లెవల్ అధికారులు(బి.ఎల్.ఓ.లు) జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఏఈఆర్ఓలు, బి.ఎల్.ఓ.లు, సూపర్‌వైజర్ లకు డ్రాఫ్ట్ రోల్ తరువాత చేయు కార్యాచరణపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ముసాయి దాకు ముందు కాలంలో, 2025 తుది ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాతో మ్యాప్ చేయడం జరిగిందని తెలిపారు. మ్యాపింగ్ కాని మరియు తార్కిక వ్యత్యాసాల వర్గం కిందకు వచ్చే ఓటర్లు అర్బన్ పరిధిలో 29,880 మందిని గుర్తించటం జరిగిందన్నారు. వీరందరికీ ఇంటింటికి వెళ్లి బీఎల్ఓలు నోటీసులు ఇవ్వవలసి ఉంటుంద న్నారు. విచారణల కోసం వేర్వేరు షెడ్యూల్ తేదీలను నిర్ణయించామని తెలిపారు. నోటీసులను జారీ చేయడం, ఓటర్ల వ్యక్తిగత హాజరు కోసం విచారణ లను షెడ్యూల్ చేయడం అవసరమైన పత్రాలను అందించడం గురించి వివరించారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎమ్మార్వో రంజిత్ కుమార్, ఇతర ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## మోరంపూడి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లకు మోక్షం



**రూ 3.44 కోట్లతో పనులు ప్రారంభం**

**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 10:** కూటమి ప్రభుత్వం లో మోరంపూడి ఫ్లైఓవర్ పూర్తి అయినప్పటికీ సర్వీస్ రోడ్లు పూర్తవక ప్రజలు వాహన దారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు.ఈసమస్యపై అనేకసార్లు నేషనల్ హైవే అథారిటీ తో సమన్వయం చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టక జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ సమస్యపై ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పాత టెండర్ ప్రక్రియను రద్దు చేసి నూతన టెండర్ నిర్వహించాలని కోరారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు నూతన టెండర్ ప్రక్రియ పూర్తయిందని మొరంపూడి సర్వీస్ రోడ్లకు రూ.3.44 కోట్లు, వేమగిరి ఫ్లై ఓవర్ కు 87.05 కోట్లు, బొమ్మూరు నుండి బుర్రిలంక, కడియపులంక, పొట్టిలంక వరకు సోలార్ హైవే లైటింగ్ కు 0.84 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, వేగంగా పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్కు సూచించామని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మోరంపూడి సర్వీస్ రోడ్లు పాడై ప్రజలు అవస్థలు పడడం తాను స్వయంగా పరిశీలించా నన్నారు. తాను హైవే అథారిటీ అధికారులను సమస్యను పరిష్కారం చేసేందుకు సమన్వయం చేశానన్నారు. మోరంపూడి సర్వీస్ రోడ్లకు మోక్షం కలిగిందని పనులు మొదలుపెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## పడిలేచిన కెరటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ







**ప్రజల సమస్యలు కోసం ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుంది**

**శాంతియుతంగా చేస్తున్న నిరసన ర్యాలీ పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్య**

**వడ్డి రఘురామ్ నాయుడు**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 10.** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో డీఎస్సి అవకతవకలపై సీబీఐ విచారణ చేయాలని, నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. బైక్ ర్యాలీకి అనుమతి లేదంటూ వెంటనే ర్యాలీని ఆపాలని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పోలీసులు మోహరించారు. దీంతో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు కి పోలీసులు కి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బైక్ లను అడ్డుకోవడంతో కాలినడకన ర్యాలీ చేస్తామంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు నడిచి తాడేపల్లిగూడెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం తమ తప్పులు ప్రజలకు తెలియనివ్వకుండా ఎప్పటికప్పుడు నిరసనలు అడ్డుకుంటూనే ఉందని మండిపడ్డారు. శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తే పోలీసులు దారుణంగా అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కరువైందని ఎద్దేవాచేశారు.

డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ కావాలని, కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. డీఎస్సీ నియామకాలలో భారీ అక్రమాలు, అవకతవకలు జరిగాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి గా ఉండే హక్కు లేదని, రాజీనామా వెంటనే చేయాలన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లోపించి, వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడంపై ఈ కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ?ఎన్నికల ముందు ప్రతి నిరుద్యోగికి నెలకు ?3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు రూపాయి కూడా విదారించకుండా యువతను దారుణంగా మోసం చేశారన్నారు. అమలుకాని నిరుద్యోగ భృతిపై సమాధానం చెప్పాలన్నారు. ?ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో విఫలం అయిందన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల యాజమాన్యాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో పడిందన్నారు. ?విద్యార్థుల సంక్షేమాన్ని, యువత ఉద్యోగ అవకాశాలను గాలికొదిలేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పేరుతో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి 1500, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ వంటి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు.

ప్రజల సమస్యలు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాటం చేస్తుందని,. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. పోలీసులు ఎంత అడ్డుకున్న తమ ఉద్యమం ఆగదన్నారు. పడి లేచిన కెరటం లాంటిది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, ఎప్పుడూ ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.


# రైతన్నా మీ కోసం సార్వాలో ఎల్ నీనో ను ఎదుర్కొందాం







**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 10:-**జిల్లాలో ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితులలో అడపాదడపా వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలకు సార్వా వరి పంటలో చీడపీడలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, రైతులు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమీషనరేట్ డి డి ఎ అడ్డాల పార్వతి రైతులకు తెలిపారు.సోమవారం గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, పలు పంటల్లో ఎల్ నీనో పరిస్థితి పై విశ్లేషణ, ఎదుర్కొనే పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంనకు కోరుకొండ ఎడిఎ దేవరకొండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు, శాస్త్రవేత్తలు మానుకొండ శ్రీనివాస్, భవాని ప్రసాద్, ప్రవీణ, భువనేశ్వరి, ఆనంద్, అప్పారావు హాజరైనారు. వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విఏఏ లు సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహ రావు మాట్లాడుతూ, ఎల్ నీనో వర్షాభావ పరిస్థితి కి వరిలో ఆకునల్లి ఆశించి, ఆకులు ఎర్రబడితే, నివారణకు నీటిలో కరిగే గంధకం 3.0 మి. గ్రా . / లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎల్ నీనో కి పాటించ వలసిన జాగ్రత్తలు తెలిపారు.డా.భవాని ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్ నీనో పరిస్థితులకు అనువైన రకాల ఎంపిక గురించి తెలిపారు.డా. భువనేశ్వరి మాట్లాడుతూ వరి పంటలో ఎండాకు తెగులు సోకినట్లయితే, పాత నీటిని తీసి, ఆరగట్టి, తిరిగి నీరు పెట్టాలి. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికశీగా ఆపివేయాలి, మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎకరాకు 20 కిలోలు వేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాపర్ హైడ్రాక్సయిడ్ 2.0 గ్రా / లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.గడ్డి దుబ్బు తెగులు లేదా కాండం కుళ్ళు తెగులు కనిపిస్తే, నివారణకు టెబ్యూకోనజోల్ 2.0 మి. లీ./ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.డా. ఏ. ఆనంద్ మాట్లాడుతూ, వరి పంట లో మొవ్వు పురుగు నివారణకు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ. లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు.డా మానుకొండ శ్రీనివాస్ వరిలో నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించారు.రైతు శిక్షణ కార్యక్రమంలో ఎ డి ఎ శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఎల్ నీనో నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపడుతున్న పంటల వికేంద్రీకరణ, యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. ఈ క్రాపింగ్, పంటల బీమా గురించి వివరించారు.అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు పరిష్కారము తెలియజేసారు.

# పాఠాలు లేని పుస్తకం - టీచర్ లేని తరగతి: గోకవరం విద్యార్థుల ఆవేదన





- పి.జి.ఆర్.ఎస్ కు ఫిర్యాదు: మాకు లెక్కల మాస్టర్ కావాలి
- అచ్చుతాపురం గ్రామ తల్లిదండ్రుల డిమాండ్

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 10:-**ప్రభుత్వం పాఠశాలలో తరగతుల స్థాయి పెంచింది. కానీ ఆ తరగతులకు చెప్పే ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు.ఫలితంగా గోకవరం మండలంలోని అచ్చుతాపురం హైస్కూల్ పాఠశాలలో తరగతుల పిల్లలకు సరిగ్గా లెక్కలు చెప్పే టీచర్ లేరు. సార్ మాకు లెక్కలు అర్థం కావడం లేదు. మాకు లెక్కల మాస్టర్ కావాలి" అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు పి.జి.ఆర్.ఎస్ - ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక రాజమహేంద్రవరంలో ఫిర్యాదు చేశారుతరగతి గది ఉంది, బెంచీలు ఉన్నాయి, పుస్తకాలు ఉన్నాయి. కానీ పాఠం చెప్పే గురువు లేడు.ఇది విద్యార్థుల భవిష్యత్తు పై ప్రభావం చూపుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆ పాఠశాలకు లెక్కల ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండాలి. అది ప్రభుత్వ బాధ్యత కానీ ఉపాధ్యాయుల నియమించలేదు కానీ తరగతినే స్థాయి పెంచడం ఇప్పటికే రెండు నెలలు కాలం గడిచిపోవడం కూడా విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ని కలిసి లిఖితపూర్వక గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ఇప్పటికైనా అధికారుల స్పందించి గోకవరం మండలం అచ్చుతపురం గ్రామంలోని హైస్కూల్ కు లెక్కలు మాస్టారు కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో నన్న నియమించి మా పిల్లల భవిష్యత్తుతో ఆడుకోకుండా మా సహకరించాలని కోరారు. దీనికి సంబంధించిన ఫిర్యాదు కాపీలను గోకవరంలోని మీడియాకు అందజేశారు.

# డైమండ్స్ లయన్స్ క్లబ్ చే దివ్యాంగుల పిల్లలకు సేవా కార్యక్రమం.




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 10.** తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ వైస్ ప్రసిడెంట్ లయన్ వేగేశ్న రామరాజు గారి పుట్టినరోజు వేడుకలు భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించి దివ్యాంగుల పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, పలకలు, చైర్స్ స్నాక్స్ అందజేసిన అధ్యక్షులు లయన్ చెన్నారెడ్డి సతీష్ మాట్లాడుతూ 316జి జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ దశక సుబ్బారావు రీజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు సూచనలుతో ఈ సేవా కార్యక్రమం జరుపుతున్నాం అనిక్లబ్ వైస్ ప్రసిడెంట్ లయన్ వేగేశ్న రామరాజు మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే శక్తిని ఆ దేవుడు ప్రసాదించాలని ప్రతి సంవత్సరం ఇలా సేవా కార్యక్రమం లు చేస్తున్న రామరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ ప్రతి ఒక్కరు ముఖ్యమైన వేడుకలు దివ్యాంగుల పిల్లల మధ్య నిర్వహించుకొని దివ్యాంగుల పిల్ల విద్యకు అవసరమైన సామాగ్రి అందజేసి దివ్యాంగుల పిల్లల్లో చైతన్యాన్ని కలిగిస్తున్న తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులు ఎర్ర ఆంజనేయస్వామి , తమ్ముబత్తుల సత్యనారాయణ, కృష్ణ కాంత్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య, అంగన్వాడి టీచర్ సత్యవతి ఉష దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# త్యాగాల పునాదులపై యూటీఎఫ్ ప్రస్థానం





**ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే లక్ష్యం**

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** ఉపాధ్యాయుల హక్కులు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం యూటీఎఫ్ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ అన్నారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నెల్లిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.మండల యూటీఎఫ్ అధ్యక్షుడు కామ్రేడ్ బొజ్జి దొర అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ కార్యకర్త, పీఎస్‌హెచ్‌ఎం కామ్రేడ్ అన్నం చిన్నారెడ్డి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె. కృష్ణ మాట్లాడుతూ యూటీఎఫ్ 52 ఏళ్ల ప్రస్థానం కేవలం ఉపాధ్యాయ సంఘ చరిత్ర కాదని, ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం సాగిన పోరాట చరిత్ర అని పేర్కొన్నారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు జీవితాలను అంకితం చేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హక్కులతో పాటు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యను కాపాడటం, విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం కోసం యూటీఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. యూటీఎఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, వత్సవాయి సూర్యనారాయణరాజుతో పాటు ఉద్యమంలో త్యాగాలు చేసిన వారికి నాయకులు నివాళులర్పించారు.

**రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**

జెండా ఆవిష్కరణ అనంతరం పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జి దొర, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శులు కె. వెంకన్న దొర, సి.హెచ్. కృష్ణ, సి.హెచ్. కృష్ణ దొర, సి.హెచ్. నగేష్, డి. మనోజ్ భాస్కర్‌తో పాటు ఉపాధ్యాయులు ఐ. పద్మావతి, వై. పద్మ, పి. చింతాలమ్మ, ఇ. రామచెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ సీట్లు సాధించిన నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు


సీహెచ్ రక్షిత


జి.గౌతమ్


ఎం. భానుచరణ్


యు.లక్ష్మీదుర్గా ప్రసాద్

**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 10:**నారాయణపురంలోని మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ పూర్తి చేసిన విద్యార్థులు ఈఏపీసెట్‌లో ఉత్తీర్ణత సాధించి, తొలి విడత కౌన్సెలింగ్‌లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందడం పట్ల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం అందించిన గణిత అధ్యాపకులు రమేష్, భౌతికశాస్త్ర అధ్యాపకురాలు హేమ, రసాయనశాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసుకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

కళాశాల చరిత్రలో ఈ ఏడాది తొలి విడత కౌన్సెలింగ్‌లోనే తొమ్మిది మంది విద్యార్థులు ఉచిత ఇంజనీరింగ్ సీట్లు సాధించడం విశేషమని డాక్టర్ బెజగం శ్రీనివాసు తెలిపారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో మరికొందరు విద్యార్థులకు కూడా ఇంజనీరింగ్ సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ కళాశాలలో చదివిన పేద విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల విద్యార్థులతో పోటీ పడుతూ ఈ స్థాయి విజయం సాధించడం అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల కృషికి నిదర్శనమని డీఐఈవో ఎన్టీఆర్ జిల్లా, ఆర్ఐవో కృష్ణా జిల్లా అధికారి, నారాయణపురం కళాశాల ప్రిన్సిపాల్ బి. ప్రభాకరరావు అభినందించారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించిన సూర్య పీఠం ట్రస్టు.




**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 10:-**చక్కగా చదువుకునే విద్యార్థులకు పేదరికం ఆటంకం కాకూడదనే ఉద్దేశ్యం తో విద్యార్థికి 5000/ చొప్పున 11 మందిపేద విద్యార్థు లకు సూర్య పీఠం ట్రస్టు ద్వారా కొత్తపల్లి వాస్తవ్యులు ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పువ్వల సూర్య మోహన్ చేతుల మీదుగా చెక్కులు అందించామన్నారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ చదువు ద్వారా చక్కటి జ్ఞాన సంస్కారము తత్ ఫలితంగా లోక శాంతి సిద్ధిస్తాయని కావున అన్ని వర్గాల పిల్లలు చక్కగా చదువుకోవాలని చదువుకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు.ఈ కార్యక్రమంలో అక్షింతల రాజా,దోసపాటి సుబ్బారావు, కొత్తపల్లి సత్యనారాయణ,కొరిపిల్లి అప్పలస్వామి, పిల్లంగోరు పాపారావు,నంగినీడి రాంబాబు చిటికెల పాండు,దేవిశెట్టి చక్కరావు,మార్నీడి రంగబాబు, సుంకర త్రిమూర్తులు,సిద్ధా వాసు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపేటప్రాథమిక పాఠశాలను సందర్శించిన,కమిషన్,సభ్యులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.10:**ఆంధ్రప్రదేశ్,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమి షన్,సభ్యులు చల్లమధుసూదన్,వి.ఆర్.పురం, మండలంలోగుర్రంపేటప్రాథమికపాఠశాలనుసోమ వారం,సందర్శించి,బాలలకుప్రతిసంవత్సరంఇచ్చే ఎస్.ఆర్.కె.వి.ఎం కిట్ల నాణ్యత,మరియువాటిపం పిణీవివరాలుగురించి,తెలుసుకున్నారు.అదేవిధంగా కస్తూరిబావిద్యాలయంరేఖపల్లి పాఠశాలనుసందర్శిం చి,పిల్లలతోవిద్యాభ్యాసం,ఆహారనాణ్యత,ఆహారపదా ర్థాల,పరిశు భ్రత,వంటశాలపరిశుభ్రత,వంటసామాగ్రి స్టోరేజ్, గదినిపరిశీలించి,చిన్నచిన్నలోపాలను,తెలియ జేశారు.అదేవిధంగాకస్తూరి ,బాపాఠశాలలో ఆర్.ఓ.పి. ఎల్.ఏ.ఎన్.టి.రిపేరుగురించి, సమగ్రశిక్షణవారితోమా ట్లాడిచేయిస్తానని,హామీఇచ్చారు.ఈసందర్శించి,వారి లోఐసిడిఎస్,ప్రాజెక్ట్,ఆఫీసర్,మల్లిక,మండల విద్యా శాఖఅధికారి,2.సిహెచ్.బాబురావు,డాక్టర్,దిల్,షహ నాజ్,ఎస్.ఓ.వెంకమ్మ,తదితరులు,పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# భార్యపై రుబ్బురోలు పోత్రంతో భర్త దాడి

✹ నిందితుడికి 14 రోజుల రిమాండ్

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు: 10:** భర్త ఇంటికి సమయానికి రాలేదని భర్తను నిలదీసిన భార్య విజయలక్ష్మి పై రుబ్బురోలు పొత్తరంతో భర్త దాడి చేసిన సంఘటన సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామంలో అరుంధతిపేటలో చోటుచేసుకుంది. భార్య ముప్పిడి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్సై ఎల్. శ్రీను నాయక్ కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని సెవెంత్ కోర్టు ముందు హాజరుపరచుగా 14 రోజులు రిమాండ్ విధించారు.

# మెడికో ప్రియాంక కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలి

✹ ఐమాక్స్ థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం పై నోటీసులు
✹ మీడియా సమావేశంలో జనసేన ఎమ్మెల్యే బత్తుల , నాయకులు వెల్లడి



**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 10:**
ఇటీవల నగరంలో చోటు చేసుకున్న విద్యార్థిని ప్రియాంక ఘటనల్లో పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని జనసేన నాయకులు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మెడికల్ మెడికో ప్రియాంక మృతి చెందడం విషాదకరమని, సంతాపం తెలిపారు. నగర జనసేన నాయకులతో కలిసి స్వగృహంలో ఆయన స్వగృహంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బత్తుల

మాట్లాడుతూ, వైద్య వృత్తిపై ఎంతో సేవ చేయాలని భావించిన మెడికో ప్రియాంక మృతి రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజలను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను కదిలించి వేసిందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధ్యతగా బాధితరాలికి మెరుగైన వైద్యం కోసం ప్రయత్నించిందని , అయితే ఆమె మృతి చెందడం దురదృష్టకరమని రూ .20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఆ కుటుంబానికి చెల్లించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కేసులో రాజకీయ వత్తుడులు లేవని నిందితులను ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాధారణ రోడ్డు ప్రమాద సంఘటన గా మొదట భావించిన పోలీసులు అనంతరం తీవ్రమైన గాయాలు చివరకు మృతి చెందడంతో ఈ కేసులో హత్యయత్నం సెక్షన్లు, వాహనాల సెక్షన్లు కూడా నమోదు చేశారని సమగ్ర విచారణ చేస్తున్నారన్నారు. ఈ ఘటనలో లో మద్యం మత్తులో ఉన్న నిందితులతో ఘర్షణ పడిన థియేటర్ సెక్యూరిటీ గార్డు, యాజమాన్యం వారిని నిర్బంధించి పోలీసులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం కూడా ఉందన్నారు. థియేటర్ యాజమాన్యానికి కూడా ప్రభుత్వం నోటీసులు ఇస్తుందని తెలిపారు. యాజమాన్యం అప్రమత్తంగా ఉన్నట్లయితే ఘటన జరిగేది కాదన్నారు. థియేటర్ ఇన్ గేటు , అవు టు గేట్లు మెయిన్ రోడ్ ని మీదకు ఆక్రమించుకొని ఉండడంతో తరచూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రెండు గేట్ల దిశలు మార్చాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు అత్తి సత్యనారాయణ, వై శ్రీనివాసు, గంటా స్వరూపదేవి, వేగిశెట్టి రాజు లు తదితరులు మాట్లాడుతూ

మెడికో ప్రియాంక మృతి విషాదకరమని, మద్యం మత్తులో యువకులు డి కొట్టి తీవ్రంగా గాయపరచడం దారుణమైన సంఘటన అని , నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆక్రమణలపై పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు: 10:** సీతానగరం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎమ్ భారతి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. దీనిలో చినకొండేపూడి, జాలిమూడి గ్రామాల నుంచి రెండు అర్జీలు వచ్చాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ చినకొండేపూడి గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగు బొమ్మల సెంటర్ సమీపంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది అధికారులు ప్రభుత్వ స్థలం గుర్తించి కాపాడాలని యేళ్ళ వెంకట రామకృష్ణ పిర్యాదు చేయడం జరిగింది. అలాగే జాలిమూడి గ్రామంలో 15 విద్యుత్ స్తంభాలు పడతాయి అని వాటిని వెంటనే వేయించే ఏర్పాటు చేయాలని పోలిన రమేష్ పిర్యాదు చేశారు. అని అన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేయడం జరిగింది అని అన్నారు. అలాగే అందిన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపిలకు ఆధునిక వైద్య విజ్ఞానం పై సదస్సు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగష్టు 10:** ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక జే ఎన్ రోడ్డులోని ఉన్న రిషిత గ్రాండ్ హోటల్లో బి ఎం పి లకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో స్పార్క్ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ ఎం.రవి కిరణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ బి స్పందన హాజర య్యారు. వైద్యపరంగా వస్తున్న ఆధునిక వైద్య విధానాలను వివరించారు. కార్యక్రమానికి ముందు మెడికల్ విద్యార్థిని డా.ప్రియాంక అకాల మరణానికి రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణ ఆధ్వర్యంలో సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నాబత్తుల శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పక్కుర్తి సత్యనారాయణ, కార్యదర్శి డి రాంబాబు, ఉపాధ్యక్షులు ఎం వి వి సత్యనారాయణ,కోశాధికారి కె వి ఎస్ ఆంజనేయులు, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కె.మనోహర్, కోశాధికారి టి.రామాంజనేయులు,అలాగే వివిధ మండలాల నుంచి నాయకులు హాజర య్యారు. మొత్తం 130 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారని రాజమండ్రి నగర శాఖ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి వి బాలకృష్ణ, వివి ప్రసాద్ బాబు, వి శివశంకర్, వారి కార్యవర్గం తెలిపారు.


# ఆదివాసీ దినోత్సవం పండుగ కాదు.. హక్కుల పోరాట దినం



✹ ఆదివాసీ చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలి
✹ కొత్తకొండమొదలులో ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సభ

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** ఆదివాసీ దినోత్సవం కేవలం పండుగగా జరుపుకునే రోజు కాదని, ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పోరాట మార్గాలను ఎంచుకునే దినమని ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి కొత్త కొండమొదలులో ఏజెన్సీ గిరిజన సంఘం, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాటి బుల్లబ్బాయి అధ్యక్షతన జరిగిన ఈ సభలో గిరిజన హక్కుల కోసం పోరాడి అమరులైన కారం తమన్న దొర, ద్వారా బంద్రాల చంద్రయ్య, కారుకొండ సుబ్బారెడ్డి, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా, కొమరం భీం తదితరులకు నివాళులర్పించారు. అలాగే గిరిజన భూ పోరాటాల్లో ప్రాణాలు కోల్పోయిన కుంజం రాజులు, మడి లక్ష్మయ్య, కారం పార్వతి, జెన్నీ తిరుపతిలకు సైతం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు వేట్ల విజయ, సంఘ నాయకులు కొండ్ల రామిరెడ్డి, వేట్ల సత్యనారాయణ, నవ యువ సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు కడబాల రామిరెడ్డి, రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు తదితరులు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగానే 1/70 చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి రక్షణలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అయితే ఈ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీల భూములు, జీవన హక్కులు, అస్తిత్వాన్ని కాపాడేందుకు చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులకు రక్షణ కల్పించాలని, భూ హక్కులను కాపాడాలని, ప్రభుత్వాలు చట్టాల అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఆదివాసీ హక్కుల కోసం జరిగిన పోరాటాలు, త్యాగాల స్ఫూర్తితో ప్రస్తుత తరానికి చెందిన ఆదివాసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.


ఆదివాసీ సమాజం అస్తిత్వం, భూమి, జీవనోపాధి, చట్టపరమైన హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను కొనసాగించాలని సభలో ప్రతిన బూనారు. ఆదివాసీ పోరాట యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.






# గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 10:** తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలం గ్రామాలను పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని రోడ్ల పరిస్థితి, లీకేజీలు తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

గత వైసిపి పాలనలో ఐదేళ్లలో పల్లెటూళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇచ్చి , గ్రామస్థాయిలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు గతంలో తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందని అన్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు గ్యాస్, తాగునీరు, రోడ్లు తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారని చెప్పారు. సుమారు 4,000 మంది జనాభా ఉన్న గ్రామాల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం బాధాకరమన్నారు. గత రెండేళ్లుగా ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం పోరాడుతున్నామని తెలిపారు. పడమర విప్పర్రు లో సుమారు రూ.6 కోట్లతో రోడ్డు పనులు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. జల్‌జీవన్ కార్యక్రమం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కాలనీలో ట్యాంకు నిర్మించామని, త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. చెరువుల్లో పేరుకుపోయిన మురుగును తొలగించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు తమ వంతుగా వ్యక్తిగత సహకారంతోనూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. విమర్శలు చేసే ముందు గత ప్రభుత్వ హయాంలో గ్రామానికి ఏం చేశారో కూడా పరిశీలించాలని సూచించారు. అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలు బయటపెట్టే ధైర్యం ఉండాలని సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. రాజకీయాల్లో కులం పేరుతో మాట్లాడటం, కులం వెనుక దాక్కుని విమర్శలు చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. కొందరు నాలుగు మాటలు మాట్లాడి మీడియా వెనుక దాక్కుంటున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలపై నిజంగా పోరాడాలంటే గ్రామాల్లోకి వచ్చి ప్రజలతో మాట్లాడాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 12న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీ కుబేర సుదర్శన హోమం




**గోదావరి జలాలతో 1008మంది సువాసినిలతో ఊరేగింపు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు 10:** ఈనెల 12వ తేదీన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీ కుబేర సుదర్శన హోమం, రుద్ర ఏకాదశని పూర్వక సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు నందూరి సుబ్బారావు, ఏవి రమణ, పెదిరెడ్ల శ్రీనివాస్, క్రతువు నిర్వాహకులు బోడెం నాగ సత్య రవికుమార్ చెప్పారు. తొలిసారిగా చేస్తున్నా మని, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో వాకచర్ల కృష్ణ, దూర్వాసుల సత్యనారాయణ మూర్తిలతో కల్సి సోమవారం మీడియా సమావేశంలో నందూరి సుబ్బారావు మాట్లడుతూ ప్రతినెలా అమావాస్య నాడు శ్రీ లక్ష్మీ కుబేర హోమం చేస్తున్నారని ఈసారి ఆషాడ అమావాస్యను పురస్కరించుకుని ప్రజల శ్రేయస్సుకోసం భారీ ఎత్తున లక్ష్మీ కుబేర సుదర్శన హోమం, రుద్ర ఏకాదశని పూర్వక సహస్ర ఘటాభిషేకం తలపెట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం దేశంలో తాండవిస్తున్న పరిష్కారం కోసం, వ్యవసాయ వృద్ధి కోసం ఈ క్రతువు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆరోజు ఉదయం పుష్కర్ ఘాట్ నుంచి గుడ్లగూబ వాహనంపై శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొస్తామన్నారు. గోదావరి జలాలను బిందెలతో తీసుకుని 1008మంది సువాసినిలు పాల్గొంటారనీ తెలిపారు. సువాసినిల చేత సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం లక్ష్మీ సహస్ర కుంకుమార్చన, లక్ష్మీ హవనం, కుబేర హవనం, సుదర్శన హవనం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం ఉంటాయని సుబ్బారావు వివరించారు.

ఏవి రమణ మాట్లాడుతూ, ఈ ఊరేగింపులో గుడ్లగూబ వాహనంపై శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉంటారని తెలిపారు. దాతలు తోచిన రీతిలో సాయం అందించి సహకరిస్తున్నారని ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ మాట్లాడుతూ కలియుగంలో మానవుని కోరికలు, నెరవేరుటకు లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుటకు లక్ష్మీశక్తి సాధన అవసరం అన్నారు. అష్టలక్ష్మీ స్వరూపమైన మహాలక్ష్మీ దేవిని ఆరాధిస్తే గృహములు, వ్యాపార అన్ని రంగాలలోనూ లక్ష్మీదేవి అనుగ్రహం, అభివృద్ధి సిద్ధిస్తుందని అన్నారు. ఈ ఆషాఢ మాసంలో వారాహీ నవరాత్రులు ముగిశాక మహాలక్ష్మీ దేవిని ఆరాధించుట వలన మంచి లక్ష్మీ యోగం సిద్ధిస్తుంద న్నారు. అమ్మవారి ఊరేగింపు వలన అతివృష్టి, అనావృష్టి, సర్వరోగ నివారణ కలుగుతుందన్నారు.

121మంది ఋత్విుకులతో కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ రవికుమార్ చెప్పారు. అనంతరం 16 రకాల హారతులు ఇస్తామని ఆయన చెప్పారు.

పెదిరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, కూర్మదాసు సారధ్యంలో కమిటీ సభ్యులంతా ఏర్పాట్లతో నిమగ్నం అయ్యామని చెప్పారు. . . ఊరేగింపు కోటగుమ్మం, లక్ష్మీవారపు పేట, దేవీచౌక్, నాగదేవి సెంటర్ మీదుగా కళాకేంద్రం దగ్గర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుతుందని వివరించారు. ఏవిరమణ సౌజన్యంతో ఐదు రకాల ప్రసాదాలను వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 10:** జగ్గంపేట జాతీయరహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. దీనికి సంబంధించి జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన గాది కనకదుర్గకు ఇద్దరు కుమారులు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామ పరిధిలోని తోట పెద్దకాపుకి సంబంధించి పొలం లీజుకు తీసుకుని మొక్కలు వేసుకుని నర్సరీ నడుపుకుంటున్నారు. ఈ నర్సరీలో కనకదుర్గ, ఆమె చిన్న కుమారుడు గాది మణికంఠ(21) ఉంటున్నారు. సోమవారం బ్యాంకు పని మీద యర్రవరం నుంచి కనకదుర్గ జగ్గంపేట బస్సులో రావడం జరిగింది. అయితే బ్యాంకులో కట్టవలసిన డబ్బులు మరిచిపోవడంతో చిన్నకొడుకు గాది మణికంఠకు ఫోన్ చేసి డబ్బులు తీసుకురమ్మని చెప్పింది. మణికంఠ డబ్బులు తీసుకుని యర్రవరం నుంచి జగ్గంపేట మోటారు సైకిల్ పై వస్తుండగా జగ్గంపేట జాతీయరహదారిపై చర్చి వద్ద బైక్ వేగాన్ని నియంత్రించలేక ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డుపై వడిపోయాడు. దీంతో మణికంఠకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మణికంఠ మోటారు సైకిల్ ముందుకు జారుకుంటూ పోవడంతో ముందు బైక్ పై వెళ్తున్న రామవరంకు చెందిన కోలా శ్రీనుకు గాయాలయ్యాయి. దీనిపై మణికంఠ తల్లి కనకదుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రఘునాధరావు తెలిపారు.

# జగ్గంపేట మార్కెట్ కమిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 10** : జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ అధ్యక్షతన సంఘ భవనంలో జరిగింది. సమావేశంలో రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. అనంతరం చైర్మన్ అడపా భరత్, పాలకవర్గ సభ్యులు రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తగిన నిధులు మంజూరు చేయాలి. మార్కెట్ యార్డ్ నిధులతో మెటల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. రైతుల సౌకర్యార్థం గోకవరం, కిర్లంపూడి గ్రామాల్లో మార్కెట్ కమిటీ గోడౌన్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం ముక్కొల్లు, గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించాలి. ఆగస్టు 15న మార్కెట్ కమిటీ భవనంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ వినతులపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ సహకారంతో జగ్గంపేట మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేస్తామని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొదిరెడ్డి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బోదిరెడ్ల సుబ్బారావు, పీలా మహేష్, గుమ్మల్ల అనంతలక్ష్మి, సింగలూరి రామ్ దీపు, గమిని దుర్గాప్రసాద్, షేక్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం పెన్ పవర్ ఆగస్టు 10:** ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. సోమవారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో విద్యుత్, సోలార్ అధికారులతో లో-వోల్టేజ్, ఇతర విద్యుత్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గరిష్టంగా రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.
నియోజకవర్గంలో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాడపల్లి టెంపుల్ సిటీలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని, జొన్నాడలోనూ సబ్‌స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రావులపాలెంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

# చందన స్వరూపుడు వేంకటేశ్వర స్వామి నిత్యాన్నదానానికి రూ.1.20 లక్షల విరాళం



**ఆత్రేయపురం, పెన్ పవర్ ఆగస్టు 10:** ఆధ్యాత్మిక సేవలో భాగంగా వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిత్యాన్నదాన కార్యక్రమానికి దొడ్డిపట్లకు చెందిన కుటుంబం సభ్యులురూ.1,20,000 విరాళాన్ని అందజేసింది. భక్తుల సహకారంతో ఆలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు తెలిపారు. దొడ్డిపట్ల చెందిన చెరుకువాడ సంతోష్‌కుమార్ రాజు, కీర్తి దంపతులు, వారి కుటుంబ సభ్యులు సోమవారం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిత్యాన్నదాన ప్రసాద వితరణకు రూ.1.20 లక్షల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు మాట్లాడుతూ భక్తులు అందిస్తున్న విరాళాలతో నిత్యాన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా ఆలయ ధార్మిక సేవల్లో భక్తుల భాగస్వామ్యం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.
విరాళం అందజేసిన దాత కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. నిత్యాన్నదానానికి భక్తులు, దాతలు మరింతగా సహకరించాలని ఆలయ అధికారులు

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి భారత్ వైదొలగాలి







**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే విధంగా అమెరికాతో భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుంచి వెంటనే వైదొలగాలని ఏజెన్సీ గిరిజన సంఘం, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక, కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర ఐక్యవేదిక పిలుపు మేరకు సోమవారం గంగవరంలో ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల సత్యనారాయణ, తాటి బుల్లబ్బాయి తదితరులు మాట్లాడుతూ కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబాలకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం అందించాలని, కార్మిక హక్కులను హరించే కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరారు. శాశ్వత పనుల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటలకు సమగ్ర వ్యవసాయ వ్యయానికి అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించి, దానికి చట్టబద్ధత కల్పించాలని నాయకులు కోరారు. కౌలు రైతులకు పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, రైతుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సమగ్ర విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఆదివాసీల హక్కులకు రక్షణగా ఉన్న 1/70 చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, గిరిజనులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ కు న్యాయవాదిని నియమించాలి



- జిల్లాకొక మానవ హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేయాలి
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలు కలిగి సామాజిక బాధ్యత గల పాలకులే శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడగలుగుతారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అర్పిసి వ్యవస్థాపాక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అన్నారు. అర్పిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారంతపు సమావేశా నికి అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లా డుతూ, పోలీస్ శాఖపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంచుకోవాల్సిన అవసరం వుందన్నారు. అనేక పిర్యాదుల్లో వర్తించే సెక్షన్స్ కాకుండా అనవసర సెక్షన్ల ను నమోదు చేస్తు బాధితులకు అన్యాయం చేస్తున్నారనివిమర్శించారు. ముద్దాయికి త్వరగా బెయిల్ అవ్వాలన్నా , నెలలపాటు జైళ్ళో ఉంచాలన్నా నమోదు చేసిన క్రిమినల్ సెక్షన్స్ కీలకంగా మారతాయ న్నారు. అవ గాహనా రాహిత్య నేర పరిశోధనతో న్యాయస్థానాల్లో నేరం రుజువు కావటంలేదన్నారు.
నేర పరిశోధనలో అసలు నిజాలను కప్పిపుచ్చి సొంత కల్పితాలను సృష్టిస్తున్న కారణంగానే పోలీస్ కేసులు న్యాయస్థానాల్లో 90 శాతం వీగిపోతున్నాయన్నారు .
నేర పరిశోధన తో న్యాయ స్థానాల్లో బాధితులకు న్యాయం జరగాలన్నా , కేసుతో సంబంధం లేని సెక్షన్స్ నమోదు కాకుండా వుండాలన్నా ప్రతి పోలీస్ స్టేషన్ కు క్రిమినల్ కేసుల్లో 10 ఏళ్ల అనుభవం గల న్యాయవాదిని ప్రభుత్వం నియమించాలన్నారు. కొన్ని ప్రత్యేక (స్వతంత్ర) అధికారాలతో అధికారిగా నియమిస్తే 90 శాతం వరకు న్యాయాన్ని , చట్టాన్ని కాపాడవచ్చునని, నేరాలను నియంత్రణ చేయవచ్చు నని ఆయన అభిప్రాయ పడ్డారు.

**ప్రజలు పోలీస్ - రెవిన్యూ శాఖల పట్ల అసహనం :**

పౌర సమాజంలో అధిక శాతం ప్రజలు పోలీస్ - రెవిన్యూ శాఖలపై ఉన్న అసహనాన్నీ ప్రభుత్వం గుర్తించాలన్నారు. పోలీస్ శాఖ మూలంగా వ్యక్తి స్వేచ్ఛకు, భద్రతకు నష్టం వాటిల్లతుందని, రెవిన్యూ శాఖ మూలంగా ఆస్తి భద్రత ఆవిరై పోతుందని వాపోయారు. శృతి మించిన రెవిన్యూ అధికారాల వల్ల , దుర్వినియోగం అవుద స్తుందన్నారు. ఆస్తి హాక్కు నిలవాలన్నా , వివాదాల్లోకి నెట్టేయాలన్నా తహసీల్దార్ల పెత్తనంలోనే భూ హాక్కు వ్యవహారం లో ప్రధాన తప్పిదంగా గుర్తించా లన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో దిగువ ఉద్యోగుల్లో కొందరు అవినీతి దందాలకు దళారులుగా ఉంటారని ఆరోపించారు. తహసీల్దార్లు దిగువ ఉద్యోగుల పై వ్యతిరేక నివేదికలు శాఖా పరమైన చర్యలకు ఆదేశిస్తుంటారని ఎద్దేవా చేసారు. నిజాయితీ అధికారులు చర్యలకు సిద్ధపడితే 70 శాతం తహసీల్దార్లు జైళ్ళలో మగ్గటం ఖాయమన్నారు . మ్యానిపులేటింగ్ జరిగిన రికార్డ్ లే అధికారిక భూ రికార్డు లుగా అమలవు తున్నాయన్నారు. రెవిన్యూ శాఖలో భూనేర రికార్డ్ పుట్టను కదిలిస్తే తహసీల్దార్లు జైల్లకు వెళ్లాల్సి వస్తుందనో విధులను ముగించేస్తున్నారన్నారు. తహసీల్దార్లు చేసే అధికార దుర్వినియోగ నేరాలకు సామాన్యులు, రైతులు బలవన్మరణాలకు బలవుతురన్నారు. రెవిన్యూ శాఖలో భూనేరాలు తగ్గాలంటే ప్రతి తహసీల్దార్ కార్యాలయం లో అంతర్గత రెవిన్యూ పోలీస్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు .రాజ్యాంగ హక్కులు ఉన్నప్పటికి పాలకుల అవినీతి , అక్రమాలు కారణంగా సామాజిక , మానవ హక్కులు అమలు కావటం లేదన్నారు . ప్రస్తుతం ఉన్న మానవ హక్కుల సంఘాలు ప్రచారానికి తప్ప హక్కుల రక్షణకు , బాధితులకు న్యాయం చేకూర్చటానికి ఉపయోగ పడటం లేదన్నారు. ఉన్న మానవ హక్కుల సంఘాలకు శిక్షలు వేయడం, అమలు చేసే అధికారాలు లేకపోవటం . "కోరలు లేని పులి " పాత్ర ను పోషిస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేసారు. సంస్కరణ లతో మానవ హక్కుల సంఘాలకు కొన్ని అధికారాలను బదలా యించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మానవ హక్కుల సంఘాలను ప్రభుత్వమే అధికారికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక అక్రమాలు చాలావరకు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలు అవినీతి , అధికార దుర్వినియోగం తోనే శాసిస్తున్నాయన్నారు . పౌర సేవలు , పౌర హక్కులు అవినీతిగా మారటం కారణంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తున్నాయని సామాన్యులను బాదిస్తున్నాయన్నారు . . ప్రజలు నూతన రాజకీయ మార్పును కోరుకుంటు న్నారని , ఆ దిశగా రాజకీయ మార్పు తధ్యం అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆశాభావం వ్యక్త పరిచారు .ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి రమణ మూర్తి, దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , దుడ్డే త్రినాద్ , నాగురి దుర్గ , సుందరి, కందివలస రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా బీజేపీ నూతన కమిటీ ప్రకటన

**పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి: ఈక బుల్లికొండలు దొర**



BHARATIYA JANATA PARTY
Polavaram District
Andhra Pradesh

EEKA BULLIKONDALU DORA
District President
Cell: + 91 6301160075

Door No.1-27/a, Usirijonnalu (V), B. Velamalakota Post, Rampachodavaram Mandal, Polavaram District, Pin: 533 288

Dt. 10.08.2026

The following organizational appointments of Polavaram District shall come into immediate effect.

| Sl.No. | Designation | Name | Mandal |
|---|---|---|---|
| 1. | President | Eeka Bullikondalu Dora | Rampachodavaram |
| 2. | Vice President | Kundla Krishna Reddy | Devipatnam |
| 3. | Vice President | Tamu Suri Babu | Rajavommangi |
| 4. | Vice President | Namala Srinu | Chinturu |
| 5. | Vice President | Bada Mohan Rao | Addateegala |
| 6. | Vice President | Thurram Venkata Narayana | V.R. Puram |
| 7. | Vice President | Rolupalli Neelalamma | Y. Ramavaram |
| 8. | General Secretary | K.L.N. Guru Prasad | Rampachodavaram |
| 9. | General Secretary | D.V. Ramana Reddy | Chinturu |
| 10. | General Secretary | Kunjam Venkateswarlu | Gangavaram |
| 11. | Secretary | Padamati Lakshmana Rao | Devipatnam |
| 12. | Secretary | Revula Ramakrishna Reddy | Maredumilli |
| 13. | Secretary | Modugula Piramayya | Yetapaka |
| 14. | Secretary | Nomula Satyanarayana | Kunavaram |
| 15. | Secretary | Borra Kameswari | V.R. Puram |
| 16. | Treasurer | Cholla Viswa Reddy | Rampachodvaram |

(EEKA BULLI KONDALU DORA)
District President
Bharateya Janatha Party
Polavaram District.

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** పోలవరం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షుడు ఈక బుల్లికొండలు దొర ప్రకటించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన నూతన కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, వివిధ సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం లక్ష్యంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన జిల్లా కమిటీలో అధ్యక్షుడిగా ఈక బుల్లికొండలు దొర కొనసాగనున్నారు. ఉపాధ్యక్షులుగా కుండ్ల కృష్ణారెడ్డి (దేవీపట్నం), తాము సూరిబాబు (రాజవొమ్మంగి), నమల శ్రీను (చింతూరు), బాడా మోహన్‌రావు (అడ్డతీగల), తుర్రం వెంకటనారాయణ (వి.ఆర్.పురం), రోలుపల్లి నీలాలమ్మ (వై.రామవరం) నియమితులయ్యారు.
ప్రధాన కార్యదర్శులుగా కే.ఎల్.ఎన్. గురుప్రసాద్ (రంపచోడవరం), డి.వి. రమణారెడ్డి (చింతూరు), కుంజం వెంకటేశ్వర్లు (గంగవరం) బాధ్యతలు చేపట్టనున్నారు.
కార్యదర్శులుగా పదమటి లక్ష్మణరావు (దేవీపట్నం), రేవుల రామకృష్ణారెడ్డి (మారేడుమిల్లి), మోడుగుల పిరమయ్య (ఏటపాక), నోముల సత్యనారాయణ (కూనవరం), బొర్రా కామేశ్వరి (వి.ఆర్.పురం) నియమితులయ్యారు. కోశాధికారిగా చొల్ల విశ్వారెడ్డి (రంపచోడవరం) బాధ్యతలు నిర్వహించనున్నారు.
పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బుల్లికొండలు దొర తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. మిగిలిన మోర్చాలు, అనుబంధ విభాగాల బాధ్యతలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. నూతన జిల్లా కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. పోలవరం జిల్లాలో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు.

# మాదిగల కు ఎమ్మెల్సీ హామీ చంద్రబాబు నెరవేర్చాలి



- లేదంటే 2029 ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తాం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** గత ఎన్నికల సందర్భంగా కోనసీమ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే మాదిగ లకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు విజ్ఞప్తి చేశారు స్థానిక ప్రెస్ క్లబ్లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు మాదిగలు సంపూర్తిగా మద్దతు తెలిపారని దాంతో అధికారం లోకి వచ్చిందని అన్నారు .మాలల బెదిరింపులకు చంద్రబాబు నాయుడు లొంగిపో తున్నారని, మాదిగలకు రాజ్యాధికారం ఇస్తే వారి మాలల ఓట్లు రావనే భయపడుతున్నారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తాము కూడా అదే పని చేస్తామని అన్నారు. 2014లోనూ 2024 లోనూ చంద్రబాబు నాయుడు మాదిగలను మోసం చేశారని గుర్తు చేశారు. ఈసారి ఈసారి ఎమ్మెల్సీ పదవి కచ్చితంగా మాదిగలకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేని యెడల 2029 ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తారని కూటమి పార్టీలను ఓడించడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన చైతన్య వంతులు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేటి రాంప్రసాద్ రాచర్ల సుధాకర్ ఆళ్లగడ్డ సతీష కూరాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ వినియోగదారులు ఆగస్టు 15లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

- గడువులోగా పూర్తి చేయకపోతే గ్యాస్ కనెక్షన్ తాత్కాలికంగా నిలిచిపోయే అవకాశం
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 10:** జిల్లాలోని అన్ని ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు తమ ఈ-కేవైసీ బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియను 2026 ఆగస్టు 15లోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సూచించారు. భారత ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. వినియోగదారుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, అర్హులైన లబ్ధిదారులకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా అందించడం, అక్రమ వినియోగాన్ని నివారించడం, పారదర్శకతను పెంపొందించడం ఈ-కేవైసీ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారుల గ్యాస్ కనెక్షన్లు తాత్కాలికంగా నిలిపివేయబడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల వినియోగదారులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకునే మార్గాలు 1. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మొబైల్ యాప్‌ల ద్వారా:

హెచ్ పి పే యాప్ --హెచ్పీసీఎల్
- ఇండియన్ ఆయిల్ వన్ -- ఐఓసీఎల్
- హలో బిపి సిఎల్ యాప్ -- బిపిసిఎల్

2. సంబంధిత ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాన్ని సందర్శించడం ద్వారా.
3. గృహాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే డెలివరీ సిబ్బంది ద్వారా.

కాకినాడ జిల్లాలోని అన్ని ఎల్పీజీ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 15లోగా ఈ-కేవైసీ బయోమెట్రిక్ ధ్రువీకరణను పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ విజ్ఞప్తి చేశారు.

## బాలా త్రిపుర సుందరీ అమ్మవారికి బంగారు గాజుల విరాళం

రూ.3.60 లక్షల విలువైన రెండు బంగారు గాజులు సమర్పణ



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 10:** కాకినాడ పట్టణంలోని సూర్యారావుపేటలో కొలువై ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వాస్తవ్యులు శ్రీ బాలాభద్ర వెంకటరాజు, బాలాభద్ర లక్ష్మీకాంతి దంపతులు శ్రీ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి అలంకరణ నిమిత్తం సుమారు రూ. 3.60 లక్షల విలువైన 25 గ్రాముల బరువు కలిగిన రెండు బంగారు గాజులను దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అర్చక మండలి సమక్షంలో దాతలు బంగారు గాజులను దేవస్థాన అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. అనంతరం దాత శ్రీ బాలాభద్ర వెంకటరాజు, ఆయన కుటుంబ సభ్యులను దేవస్థానం తరఫున ఘనంగా సత్కరించారు. శ్రీ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి ప్రతిమను అందజేసి ఆశీర్వచనాలు అందించినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు,ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## రాధా,రంగా మిత్ర మండలి రాష్ట్ర కార్యదర్శిగా అబ్బిరెడ్డి ఏసు ప్రమాణస్వీకారం

రాధా,రంగా మిత్ర మండలి ఆశయసాధనకు విశేషకృషి చేస్తానని వెల్లడి



**ఆలమూరు, పెన్ పవర్, ఆగస్టు 10;**రాష్ట్ర రాధా, రంగా మిత్ర మండలి రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన అబ్బిరెడ్డి ఏసు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లో వున్న కెపి హెచ్ బీ కాలనీ సమీపంలో ఉన్న పివిఎన్ఆర్ ఎంపైర్ బిల్డింగ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాధా రంగా అభిమానులు మధ్య కోలాహలంగా ప్రమాణ స్వీకారం జరిగింది. నియోజకవర్గ నాయకులు, ఏసుకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసీల హక్కులు--అభివృద్ధికి సమష్టి కృషి





- ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ
- 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాలపై అవగాహన కల్పిస్తాం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, చింతూరు సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ ప్రతి ఏటా ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ ప్రాంతాల్లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని, వచ్చే ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలతో పాటు ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేకతను కాపాడుకునేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో ప్రతిపాదిత విద్యుత్ ప్రాజెక్టులపై పెద్దలు, యువతలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి--ఉపాధి మధ్య సమతుల్యత సాధించాల్సి ఉందన్నారు. రంపచోడవరం ప్రాంతంలోని ఎనిమిది గిరిజన తెగలు తమ సంస్కృతి, సంప్రదాయాలను సమష్టిగా ప్రదర్శించాలని సూచించారు.

**మహిళలు హక్కులపై అవగాహన పెంచుకోవాలి**

గిరిజన మహిళలు ఇళ్లకే పరిమితం కాకుండా తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆదివాసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను చట్టబద్ధంగా సాధించుకోవడంతో పాటు అభివృద్ధి ఫలాలను పొందగలరని ఆమె అన్నారు.

**పరిపాలన ప్రజలకు మరింత చేరువ**

జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో ఆదివాసీ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు. గతంలో పాడేరు వెళ్లేందుకు 7 నుంచి 8 గంటల సమయం పట్టేదని, ప్రస్తుతం జిల్లా ఏర్పాటు కారణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఐటీడీఏల ద్వారా సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం, చింతూరు ప్రాంతాల్లో ఐఏఎస్ అధికారులను నియమించి గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఆదివాసీల భాష, సంప్రదాయాలు, నృత్యాలు, జీవన విధానం ప్రకృతితో మమేకమై ఉంటాయని కలెక్టర్ కొనియాడారు. ఐక్యత, స్వచ్ఛత, సహజ జీవన విధానం ఆదివాసీల ప్రత్యేక లక్షణాలని అన్నారు. 1/70, పీసా చట్టాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఎనిమిది గిరిజన తెగలకు సంక్షేమ ఫలాలు**

రంపచోడవరంలోని స్థానిక మ్యూజియాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పీవీటీజీలతో సహా ఎనిమిది గిరిజన తెగలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి తెగకు చెందిన గొర్లె మాణిక్యరావు, కొండారెడ్డి తెగకు చెందిన సార్ల మంగిరెడ్డి, కోయదొర తెగకు చెందిన కారం చిట్టెమ్మ, వై. నాగేశ్వరరావు, మన్నందొర తెగకు చెందిన జి. అప్పలరాజు, కొండకాపు తెగకు చెందిన వి. సామయ్య, కొండకమ్మారు తెగకు చెందిన డా. తీగల ప్రభ తదితర గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, డీఎఫ్‌వోలు శివకుమార్ గంగల్, గనికి రెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, వైద్య, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, డీఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# రంపచోడవరంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు






## కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో వన్‌కే వాక్ ర్యాలీ

## ఆకట్టుకున్న గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 10:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంపచోడవరంలో సోమవారం జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకు నిర్వహించిన వన్‌కే వాక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వల్, ఓఎస్డీ జావలి, డీఎఫ్‌ఓలు శివకుమార్ గంగల్, గనికి రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి తదితర అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ దుస్తులు, సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ సభా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం రాష్ట్ర ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తదితరులు కలిసి గిరిజన జెండాను ఆవిష్కరించారు.

**గిరిజన సంస్కృతి, సంక్షేమంపై ప్రత్యేక ప్రదర్శనలు**

గిరిజన సంస్కృతి, విద్య, జీవనోపాధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. గిరిజన తెగలకు చెందిన ప్రతినిధులు తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్రీడా కార్యక్రమాల్లో భాగంగా ఆర్చరీ పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్, మహిళలకు లెమన్ అండ్ స్పూన్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో వారిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన సంక్షేమం కోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



